



www.aksharamtelugudaily.com

సుభం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 5 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 74 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి



# విజయోత్సాహంలో ఘోర విషాదం

### ఆర్‌సిబి విజయోత్సవ సభలో అపశృతి
### చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట
### ఘటనలో పదిమంది మృతి....50మందికి గాయాలు
### భారీగా తరలివచ్చిన అభిమానులతో స్టేడియం వద్ద తోపులాట
### కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన బెంగళూరు పోలీసులు
### బెంగుళూరు చేరుకున్న ఆర్‌సిబి జట్టుకు డిప్యూటి సిఎం స్వాగతం





**బెంగళూరు,జూన్4 (అక్షరం న్యూస్)**
బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్‌సిబి విజయోత్సాహంలో విషాదం చోటుచేసుకుంది. క్రికెటర్ల విజయోత్సవాతన్ని కళ్లారాచూడాలని తరలివచ్చిన అభిమానుల తోపులాట తొక్కిసలాటకు దారితీసింది. ఈ క్రమంలో పదిమంది మృత్యువాతపడ్డారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కప్పు సాధించిన ఆనందంలో అభిమానులు భారీగా చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. దీంతో అక్కడ భారీగా తొక్కిసలాట జరిగింది. చిన్నస్వామి స్టేడియం లోపలికి అభిమానులు తోసుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్లు దూకి స్టేడియంలోకి వెళ్లేందుకు అభిమానులు ప్రయత్నించారు. భారీ సంఖ్యలో వచ్చిన అభిమానులను పోలీసులు నియంత్రించలేకపోయారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పది మంది మృతి చెందారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. దాదాపు 50 మంది గాయాలపాలయ్యారు.వారిని వివిధ అస్పత్రులకు తరలించారు.అభిమానులను నియంత్రించేందు కు చిన్నస్వామి స్టేడియం దగ్గర పోలీసులు లాఠీఛార్జ్ ప్రారంభించారు. స్టేడియం ఖాళీ చేయాలని అభిమానులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం
# మా బాధ్యత



### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జూన్ 4 (అక్షరం న్యూస్)**
ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వం బాధ్యత, సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ

## నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల
# ఇందిరమ్మ ఇళ్లు

### మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం
### లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి

**హైదరాబాద్, జూన్ 4 (అక్షరం న్యూస్)**
ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో



## 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కల సేకరణ

అప్పుడే కులగణన
కూడా జరిగే
అవకాశం
కేంద్ర అధికార
వర్గాల వెల్లడి



## రక్షణ ఇవ్వండి.. నిజాలు
# బయటపెడతా

### ఫోన్ ట్యాపింగ్‌పై నందకుమార్

**హైదరాబాద్, జూన్ 4 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్‌పె ఎమ్మెల్యేల కొనుగోలు కేసు నిందితుడు నంద కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2022 ఎమ్మెల్యేల కొనుగోలు కేసులు నందకుమార్ నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తన ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని.. ఈ విషయంపై అప్పటి డీజీపీ రవి గుప్తాకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



# నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటు-oదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్నిగత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ.8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ.6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటు-oబ సభ్యులు కట్టు-కున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పే-÷-టటె- ప్రతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత

సంఘాలతో పలుమార్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు. మీ వద్ద స్వీకరించిన సమాచారాన్ని కమిటీకి పలు దఫాలుగా వివరించారు.

గత కొన్ని సంవత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయాం, ఇక ఎక్కువ కాలం పెండింగ్లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలనదే ప్రభుత్వ ఆలోచన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు వివరించారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు గా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నిటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం

ప్రాధాన్యతగా భావిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకుపోవాలన్న ఆలోచనతోనే క్యాబినెట్ సమావేశానికి ముందు ఉద్యోగ సంఘాలతో సమావేశమైనట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే మా ప్రభుత్వం రాగానే మొదటి తారీకు నే జీతాలు చెల్లిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చాం, విజయవంతంగా అమలు చేస్తున్నాం వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.

వనరులు సమకూర్చుకొని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నాం అదే నేపథ్యంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నాం ఈ కసరత్తు విజయవంతం కావాలని మనసున్న ప్రభుత్వం కోరుకుంటుందని వివరించారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతోనే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని వివరించారు.

ప్రభుత్వ ఆదాయానికి మరియు ఖర్చుకు చేయాల్సిన పనులను బేరీజు వేసుకొని ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి బలంగా ఉన్నారని డిప్యూటీ సీఎం ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెళ్లిళ్లు, ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన సమస్యలపై క్యాబినెట్ సహచరులం అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న అంశంపై ఎవరికీ భిన్నాభిప్రాయం లేదని తెలిపారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో ఉద్యోగ సంఘాల సమస్యలపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి ఒక నివేదిక రూపొందించి క్యాబినెట్ కు నివేదిస్తాం, పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు.

ఈ సమావేశం లో అధికారులు నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్, సందీప్ కుమార్ సుల్తానియా, మహేష్ దత్ ఎక్కా తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో అంతా బాగానే పనిచేశారు

**ప్రజా సమస్యలపరిష్కారమే ఎజెండగా ముందుకు సాగాలి**
**పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన**
**ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు కేంద్రం సానుకూలం**
**15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా**
**సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే ఆమోదం.**
**248మంది కానిస్టేబళ్ల ప్రమోషన్లకు ఓకే**
**పోలీసు అకాడమికి అదనంగా 94.45 ఎకరాలు**
**వైఎస్సార్ కడప జిల్లాగా మార్పునకు ఆమోదం**
**కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి**

అమరావతి,జూన్4: ఏడాది పరిపాలన అంతా బాగుందని, మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు.

పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని సీఎం తెలిపారు. ఈ ఏడాది మంత్రులు బాగా పనిచేశారని.. ఇంకా కష్టపడాలని.. ఈ ఏడాది ఏం చేశారనేది ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. రాబోయే ఏడాదికి ప్లాన్ చేసుకోవాలన్నారు.

ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కేబినెట్ సమావేశంలో.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు మంత్రులందరం అభినందనలు తెలిపామని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత.. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వివరించారు.. సంక్షేమ కార్యక్రమాలు బాగా చేశామని, కానీ ఏం చేసినా జనాన్ని ఎంపవర్ చేయాలని మంత్రులకు సిఎం తెలిపారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్ట్‌లకు కేంద్రం సాయం చేస్తుందన్నారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తోందని.. ఆలస్యం అయితే ప్రతీ ఏడాది వ్యయం పెరుగుతుందని అన్నారు. నిధుల సమీకరణ కూడా జరుగు తోందన్నారు. పోలవరం, బనకచర్లకు కేంద్రం, రాష్ట్రం, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, హైబ్రిడ్ అన్యూటీ మోడల్లో కూడా నిధులు వస్తాయని అన్నారు. నదుల అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా ఉందంటూ సీఎం సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం, బనకచర్లను చేపట్టి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు. క్వాంటం వ్యాలీని చేయాలని.. 2026 జనవరికి కార్యరూపం తీసుకురావాలని వెల్లడించారు. క్వాంటం వ్యాలీ బిల్డింగ్ డిజైన్స్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పంపించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. కేబినెట్‌లో యువగళం గురించి మంత్రి లోకేష్ ప్రస్తావిస్తూ.. యువగళం ప్రభుత్వానికి బ్రేక్ త్రూ అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రావడానికి, అధికారాన్ని అనుభవించడానికి యువగళం పాత్ర కూడా ఉందని సీఎం అన్నారు. గత ఏడాది ఇదే రోజు మనం ఊహించని విజయం లభించిందన్నారు. ప్రజలు ఆశయాలకు, అంచనాలకు అనుగుణంగా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నెల 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా నిర్వహించాలని తెలిపారు. టూరిజం మంత్రి వెళ్లి సెలబ్రెటీలను ఆహ్వానించాలని.. తాను కూడా కొంత మందికి ఫోన్లు చేసి చెబుతానని సీఎం అన్నారు. 1983లో మహానాడుకు షర్ట్‌లు పసుపునీళ్లలో ముంచుకుని అటెండ్ అయ్యారని.. అప్పటి నుంచి మహానాడు నిర్వహిస్తున్నారన్నారు. వాతావరణం బాగా సహకరించిందని.. ఇది వరకు సమ్మర్‌లో అల్లాడి పోయామన్నారు. కానీ ఇప్పుడు వాతావరణం మంచిగా సహకరించిందని అన్నారు. ఈ సారి మహానాడు బాగా జరిగింది... కార్యకర్తలు కూడా బాగా వచ్చారని కేబినెట్ సమావేశంలో తెలిపారు. ఇకపోతే సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు, రాయతీల కల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం ఇచ్చింది. కుప్పంలో రూ.8.22 కోట్లు- వయబిలిటి

గ్యాప్‌ఫండ్ విడుదలకు ఆమోదం అభించింది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే కేబినెట్ ఆమోదం. 1 ఫిబ్రవరి 2025 నాటికి అర్హులైన 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. 248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చారు. వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పోలీసు అకాడమికి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదం. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. పలు సంస్థలకు భూకేటాయింపులు, హోమ్ శాఖ కు భూ కేటాయింపులు రాయితీల కల్పన పై మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పరిశ్రమలకు సంబంధించి 2025 చట్టంలో పలు నింబధనల సవరణలకు ఆమోదం లభించింది.. ఏపీ షాప్స్ అండ్ ఎస్టాబిలిష్ మెంట్ బిల్లు 2025 చట్టంలో నింబధనల సవరణలకు ఆమోదముద్ర పడిందన్నారు.. విశాఖపట్నంలో యాత్రి నివాస్ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఇచ్చిన నిధులకు సంబంధించి ర్యాటి ఫై చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. క్వామ్ టమ్ వ్యాలీకి సంబంధించి స్కూళు ళ దగ్గర నుంచి యూనివర్సిటీల వరకు ఇన్వాల్వ్ అయ్యేలా చూడడంతో పాటు- 50 ఎకరాల కేటాయిస్తు నిర్మయం తీసుకున్నామని పార్థసారథి వెల్లడించారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం మాస్ ర్యాలీలు చేయాలి.. అందరూ పాల్గొనేలా చర్యలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించామని అన్నారు. తెలుగు సినిమా సెలెబ్రిటీలు కూడా యోగలో పాల్గొనేందుకు పర్యాటక శాఖా మంత్రి చర్యలు తీసుకుంటారని మంత్రి పార్థసారథి తెలిపారు.. మరోవైపు, ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి ముగ్గురుమంత్రులు హాజరు కాలేక పోయారు. దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి.. రవాణా శాఖా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి.. పెట్టు-బడులు మౌలిక సదుపాయాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి హాజరుకాలేదు.. దీనిపై ముందుగానే సీఎం చంద్రబాబుకు సమాచారం ఇచ్చినట్టుగా తెలుస్తోంది..

# తెలంగాణ పౌరుషం గురించి కవిత మాట్లాడడమా?

**కాళేశ్వరం ఎక్కడ చూసి కట్టారో డాడీకి లెటర్ రాయాలి**
**రాహుల్ దిగజారి మాట్లాడడం మానుకుంటే మంచిది**
**బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఎద్దేవా**

హైదరాబాద్,జూన్4: అమెరికాలో ఉద్యోగం చేసిన కవితకు తెలంగాణ పౌరుషం ఎక్కడిదని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తమ లాంటి వారికి తెలంగాణ వాదం నేర్పించింది బీజేపీ అని.. తమకు కాకుండా ఇంకెవరికి తెలంగాణ పౌరుషం ఉంటదని అన్నారు. తమది హిందుగాళ్లు బొందు గాళ్లు అన్న రక్తం కాదని.. కవిత స్టేట్‌మెంట్ ఇచ్చే ముందు స్థాయి చూసుకోవాలని విమర్శించారు. తాజాగా ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. రాహుల్ గాంధీది ఇటలీ రక్తం.. మోడీది హిందువు రక్తం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటలీ గాంధీ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని.. అమెరికా చెప్తే వినడానికి మాది పాత భారత్ కాదు ఇది కొత్త భారత్ అని తెలిపారు. రాహుల్ టి షర్ట్స్ వేసుకోవడం మాని తెలివితో మాట్లాడాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ధర్నా చౌక్‌లు ఎత్తేసిందని.. కల్వకుంట్ల కుటుంబానికి, కవితకు ధర్నా చౌక్ లో నిలబడే అర్హత లేదన్నారు. కాళేశ్వరానికి అన్ని తానే అని అపర బ్రహ్మ కేసీఆర్ చెప్పుకున్నారు.. అపర బ్రాహ్మ అని చెప్పుకున్న కేసీఆర్‌కు కూతురు కవిత డాడీ డాడీ స్ట్రక్చర్ ఎలా నిర్మించారని మరొక్క లెటర్ రాయాలని బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ ఏ కాలేజీలో చదివారు.. ఎక్కడ సివిల్ ఇంజనీరింగ్ చేశారు? ఎన్ని ప్రాజెక్ట్ లు చేశారు? అని ప్రశ్నించారు. తాము ఇప్పటిదాకా ఈడీ ఒక్కదాన్నే చూపించామని.. మీరు చూడాల్సిన డీలు ఇంకా చాలా ఉన్నాయన్నారు. అధికార గణమంతా అందాల భామల చుట్టూ తిరిగారని.. తెలంగాణ రైతులు పండించిన పంట కొనుగోలు పూర్తిగా జరగలేదన్నారు. రైతులు వారి బాధలు చెప్పుకునేందుకు బీజేపీ భరోసాకు క్యూ కట్టారని వెల్లడించారు. సీఎం, మంత్రులు పరిపాలనను గాలికి వదిలి ఢిల్లీలో మకాం వేశారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి 18 నెలల్లో 45 సార్లు ఢిల్లీకి వెళ్లారన్నారు. భరోసాలో జాబ్ క్యాలెండర్ పై ఫిర్యాదులు వచ్చిందన్నారు.. వర్షాకాలం ముందే వచ్చిన రైతుబంధు రాకపోవడం బాధాకరమని తెలిపారు. మీ కుమ్ములాటలు పక్కన పెట్టీ వెంటనే రైతు బంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# విజయోత్సాహంలో ఘోర విషాదం

గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటు-న్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

# 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కల సేకరణ

న్యూఢిల్లీ,జూన్4

దేశవ్యాప్త జనగణన ఎప్పుడు నిర్వహిస్తారోనన్న ఎదురుచూపులకు తెరపడనుంది. జనగణనపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం సన్నద్ధమవుతోంది. 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కింపు జరగనుందని కేంద్ర అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో పాటు కులగణన కూడా నిర్వహించనున్నట్లు తెలిపాయి. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరఖండ్, లద్దాఖ్‌లతో పాటు- కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం 2026 అక్టోబర్ ప్రారంభంలోనే లెక్కింపు మొదలుపెట్టే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఈ జనాభా గణన రెండు దశల్లో నిర్వహించనున్నారు. మహిళలు, పురుషుల లెక్కింపుతో పాటు కులం, ఉపకులాలను లెక్కించి జాబితా రూపొందించనున్నారు. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని 'రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా' పర్యవేక్షణలో జనాభా లెక్కలు నిర్వహిస్తారు.

సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరి సారి 2011లో దీన్ని నిర్వహించారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ ప్రక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఎప్పుడు నిర్వహిస్తారనేదాని పైనా స్పష్టత లేకుండా పోయింది. సరైన సమయంలో నిర్వహిస్తామని 2024లో ఓ సందర్భంలో కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. 16 ఏళ్ల తర్వాత తొలిసారి జనాభా గణన నిర్వహించనున్నారు. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కిపైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు- తెలుస్తోంది.

# కవిత లేఖ వెనక కెసిఆర్ వ్యూహం

**అటెన్షన్ డైవర్ట్ చేయడానికే అన్న కొండా**

హైదరాబాద్,జూన్4: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన లేఖ రాజకీయ డ్రామా మాత్రమేనని, దీని వెనుక అసలు స్కెచ్‌ను మాజీ సీఎం కేసీఆరే తయారుచేశారని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఈ డ్రామా ద్వారా కవిత మీడియా దృష్టిని ఆకర్షించగలిగిందని, హెడ్‌లైన్లలో నిలవడమే లక్ష్యంగా ఇది సాగించబడిందని వ్యాఖ్యానించారు. కవిత తన ఉద్దేశాన్ని సాధించగలిగింది. బీఆర్ఎస్ ప్రజాదరణ కోల్పోతుండటంతో దృష్టి మళ్లించేందుకు ఇది వ్యూహాత్మకంగా తయారుచేసిన స్క్రిప్టు అని అన్నారు. ఇది పూర్తిగా ట్రాష్ డ్రామా. కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచే ఈ స్కెచ్‌లన్నీ జరుగుతున్నాయని కొండా తీవ్రంగా విమర్శించారు. కేసీఆర్ కుటుంబం రాజకీయాల్లో ప్రొఫెషనల్. అవసరమైతే కాళ్లు పట్టుకుంటారు, లేకపోతే జుట్టు పట్టి తన్నేస్తారు. ఇదే వారి రాజకీయం, అని ఘాటుగా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్-బీజేపీ కలయికపై వస్తున్న ఊహాగానాలను కొండా ఖండించారు. 'కేసీఆర్ కుటుంబ సభ్యులు బీజేపీ వద్దకు వస్తే గేట్ వద్దే తన్ని తరిమేస్తాం,' అని మండిపడ్డారు. రాజకీయాల్లో సమీకరణాలు మారినా కొన్ని విలువలు మారవని స్పష్టం చేశారు. కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో సె-టైర్లు వేసిన కొండా.. 'కేసీఆర్‌కు కుటుంబమే ప్రథమం, పార్టీ రెండవది, తెలంగాణ చివరిది,' అని అన్నారు. మునుగోడు ఉపఎన్నికల సందర్భాన్ని గుర్తు చేస్తూ, కాంగ్రెస్‌తో బీఆర్ఎస్ అప్పుడే పొత్తు పెట్టు-కుందని ఆరోపించారు. మేమైతే కవితను అరెస్ట్ చేశాం. మరి కాంగ్రెస్ ప్రభుత్వాలు కేసీఆర్, కేటీఆర్‌ను ఎవరినైనా అరెస్ట్ చేశాయా అని సూటిగా ప్రశ్నించారు.

# బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పున పరిహారం**

న్యూఢిల్లీ,జూన్4: బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగళూరులో జరిగిన దుర్ఘటన హృదయ విదారకమైనదని, ఈ కష్ట సమయంలో తమ ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. దీంతోపాటు- మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు. బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీ వేడుకల్లో జరిగిన తొక్కిసలాట భయానక దృశ్యాల్ని మిగిల్చింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 11 మంది మరణించారు. ఈ విషాదకర ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా స్పందించారు. ఈ వేడుకలకు మేము ఊహించలేని విధంగా జనాలు వచ్చారని సీఎం అన్నారు. స్టేడియం సామర్థం 35,000 మంది కాగా, అనూహ్యంగా రెండు నుంచి మూడు లక్షల మంది హాజరయ్యారని వెల్లడించారు.

**రక్షణ ఇవ్వండి.. నిజాలు**

# బయటపెడతా

ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలుద్దామని అనుకున్నానని.. కానీ అపాయింట్‌మెంట్ దొరకలేదని అన్నారు. ఈరోజు (బుధవారం) ఏబీఎన్ - ఆంధ్రజ్యోతితో నందకుమార్ మాట్లాడుతూ.. అప్పటి ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావు చెబితేనే తన ఫోన్ టాప్ చేసినట్టు రాధా కిషన్ రావు కన్ఫ్యూషన్ స్టేట్మెంట్‌లో చెప్పారన్నారు.

తన ఫోన్ ట్యాప్ చేశారని రాధా కిషన్ రావు స్టేట్‌మెంట్‌తో క్లియర్‌గా తేలిందన్నారు. పక్కా సమాచారం ఉన్నా పోలీసులు ఆధారాల కోసం మూసీలో వెతికారన్నారు. ప్రభాకర్ రావు విచారణ తర్వాత ఎవరికి ఫిర్యాదు చేయాలో వాళ్లకి చేస్తానని.. తన ఫోన్ ట్యాప్ చేయడానికి ఇంటలిజెన్స్ అధికారులు ఎవరి అనుమతి తీసుకున్నారని ప్రశ్నించారు. తన ఫోన్ ట్యాప్ చేయకుండా తనకు సంబంధించిన ఆడియోలు మాజీ సీఎం కేసీఆర్‌కు (%ఖీశీతీఎవతీ జవీ ఖజ=%) ఎలా దొరికాయని నిలదీశారు. తాను రోహిత్ రెడ్డి మాట్లాడిన మాటలు కాల్ రికార్డింగ్ కావచ్చని.. కానీ సింహయాజి స్వామితో మాట్లాడిన కాల్స్ కూడా రికార్డింగేనా అని అడిగారు. ఫాం హౌస్ కేసు స్టేట్ సెంట్రల్ ఇష్యూ అని.. అందులో తాను బలైనట్లు తెలిపారు. ప్రభాకర్ రావు వచ్చినా కూడా న్యాయం జరగదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆల్రెడీ మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేస్ ఎప్పుడో అయిపోయిందని.. జస్ట్ ఫార్మాలిటీస్ కోసం ప్రభాకర్ రావు ఇండియా వస్తున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ తానే చేయించాను అని ప్రభాకర్ రావు అంగీకరిస్తే కేసు అక్కడితో ముగుసినట్టే అని అన్నారు. 'నాకు ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితులు, మాజీ సీఎం కేసీఆర్ నుంచి ప్రాణహాని ఉంది. నాకు రక్షణ కల్పిస్తే చాలా విషయాలు బయటపెడతా' అని నందకుమార్ పేర్కొన్నారు.

# అందరివాడు.. మన రఘు రాముడు

**నేటితో.. ప్రజాసేవలో ఏడాది పూర్తి చేసుకుంటున్న ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం**
**రాష్ట్ర రాజకీయాల్లో ఆయన కంటూ ప్రత్యేక స్థానం**
**92.64 శాతంతో పార్లమెంట్ కు హాజరు**
**ఇప్పటివరకు 60 అంశాలపై లోక్ సభలో ప్రస్తావన**
**పలువురు కేంద్ర మంత్రులను కలిసి ఉమ్మడి జిల్లా పరిధి సమస్యల వివరణ**
**మున్నేరు, ఆకేరు వరదలప్పుడు ముంపు గ్రామాల్లో వారం రోజులపాటు పరామర్శలు, నిత్యావసర సరుకుల పంపిణీ**
**ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని తన నియోజకవర్గాల్లో విస్తృత పర్యటనలు**
**ఎన్ఆర్ఈజీఎస్, ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా అభివృద్ధి పనులకు రూ. 145 కోట్ల కేటాయింపు**
**ఇప్పటివరకు 1,147 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.. తద్వారా రూ. 2.28 కోట్ల లబ్ధి**
**నేడు ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో వేడుకలు,**
**రక్తదాన శిబిరం నిర్వహణ**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 (అక్షరంన్యూస్)**


ఇటు రాజకీయాల్లో, అటు ప్రజాసేవలో తనదంటూ ప్రత్యేక శైలిలో దూసుకుపోతున్న రామ సహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా గెలిచి నేటి(జూన్ 5వే తేదీ)కి తొలి ఏడాదిని పూర్తి చేసుకుంటున్నారు. ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. నిత్యం ప్రజలకు ప్రభుత్వపరంగా ఏదో ఒక లబ్ధి చేకూరేలా.. కృషి చేశారు. ఈ ఏడాది కాలంలో.. ప్రధాన అంశాలు కొన్ని ఇలా.. పార్లమెంట్ లో తొలి అంశంగా.. మరుగున పడిన కొత్తగూడెం విమానాశ్రయం అంశాన్ని లేవనెత్తారు. పలుమార్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని కలిసి వివరించడంతో.. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ( ఏఐఏ) నుంచి ప్రత్యేక బృందం వచ్చి కొత్తగూడెంలో సర్వే పూర్తి చేసింది.

**పలువురు కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి... సమస్యలు వివరించి.. డోర్నకల్- మిర్యాలగూడ రైల్వే లైన్ మార్పు కోరి,**

కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ ని గతేడాది నవంబర్ 27వ తేదీన కలిసి.. ఖమ్మం - దేవరపల్లి అలైన్మెంట్, కోదాడ - ఖమ్మం హైవే పురోగతి, పాన్నేకల్ - దంసలాపురం మార్గంలో సర్వీస్ రోడ్డు మంజూరుకు కృషి చేశారు. కేంద్ర రైల్వే మంత్రిని, రైల్వే జీఎంలను కలిసి.. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా వెళ్ళనున్న డోర్నకల్- మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చాలని కోరి, ప్రత్యామ్నాయంగా పాపటపల్లి కురవి, మరిపెడ మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించారు. అలాగే.. ఖమ్మం, కొత్తగూడెంలలో దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న రైల్వే స్టేషన్ల ఎదుటి రోడ్ల విస్తరణ పనులకు మోక్షం కలిగేలా కృషి చేశారు. పార్లమెంట్ సమావేశాలకు 92.64 హాజరు.. 60 అంశాలపై ప్రస్తావన, ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి.. లోక్ సభ సమావేశాలకు సంబంధించి మొత్తం నాలుగు సెషన్ లలో 68 రోజులు జరగ్గా.. 63 రోజులు హాజరయ్యారు. మొత్తం 92.64 హాజరు శాతం నమోదయింది. 53 అన్ స్టార్డ్ ప్రశ్నలు, స్టార్డ్ ప్రశ్నలు మూడు, 377 నిబంధన కింద 4 మొత్తం 60 ప్రశ్నలు సంధించారు. ఇందులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రధాన అంశాలను ప్రస్తావించారు.

**ప్రజా సేవలో ఎప్పుడూ ముందే..**

ప్రజల కష్టాలు ప్రత్యక్షంగా చూసి.. వారికి ప్రభుత్వ పరంగా.. వ్యక్తిగతంగా సాయం అందేలా ఎంపీ రఘురాం రెడ్డి విశేష కృషి చేస్తున్నారు. మున్నేరు, ఆకేరు వరదలప్పుడు ఎంపీ రఘురాం రెడ్డి వరద



ప్రభావిత కాలనీలు, గ్రామాలకు వెళ్లి.. మోకాలి లోతు నీటిలో ఇంటింటికీ తిరుగుతూ బాధిత కుటుంబాలను పరామర్శించారు. వ్యక్తిగతంగా నిత్యావసర సరుకులు, గ్యాస్ స్ట వ్ లు పంపిణీ చేశారు.

అలాగే ఇప్పటివరకు.. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్, ఎంపీ ల్యాడ్స్ నిధులు మొత్తం రూ. 145 కోట్లను ఉభయ జిల్లాల్లో వివిధ అభివృద్ధి పనులకు వెచ్చించారు. అలాగే ఇప్పటివరకు 1,147 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా రూ. 2.28 కోట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

**నేడు ఎంపీ క్యాంపు కార్యాలయంలో.. రక్తదానం**

పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రజా సేవలో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా.. గురువారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. అలాగే పలు సేవా కార్యక్రమాలు ఉంటాయి.

# ఏన్కూర్ లో బడిబాటలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 /వైరా (అక్షరంన్యూస్)**

జడ్.పి.హెచ్.ఎస్ ఏన్కూర్ ఉపాధ్యాయులు ఏన్కూర్ గ్రామంలో నూతన విద్యార్థులను తమ పాఠశాలలో నమోదు చేసుకునే నిమిత్తం డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. సైదయ్య తెలిపారు. ఈ క్యాంపెయిన్ లో ప్రధానో పాధ్యాయుడు జడ్.పి.హెచ్.ఎస్ ఏన్కూర్ మాట్లాడుతూ ఎందుకు ప్రభుత్వ పాఠశాలలో చేరాలో విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేస్తూ, పాఠశాలలో ఉన్న సౌకర్యాలు అన్ని వారి దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థులను జడ్పీహెచ్ఎస్ ఏనుకూర్లో అడ్మిషన్ చేయడం జరిగింది.

ఈ డోర్ టు డోర్ క్యాంపెయిన్ లో పాఠశాల సిబ్బంది రాఘవరావు, వర్జీనియా ,సులోచన ప్రసాద్, అభిజిత్ ,సి ఆర్ పి కృష్ణ ప్రసాద్ మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దారా బాలరాజు సేవలు మరువలేనివి

**నిబద్ధత కలిగిన నాయకున్ని కోల్పోయాం**
**దారా బాలరాజు మృతి వ్యక్తిగతంగా తీరని లోటు**
**సంతాప సభలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 (అక్షరంన్యూస్)**

మధిర మండలం ఆత్కూరు గ్రామంలో మధిర మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు సంతాప సభలో పాల్గొన్న డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముందుగా దారా బాలరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం నందిని విక్రమార్క మాట్లాడుతూ దారా బాలరాజు మృతి వ్యక్తిగతంగా తీరని లోటని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేశారని నిబద్ధత కలిగిన నాయకున్ని కోల్పోయామని తెలిపారు. దారా బాలరాజు చేసిన సేవలు మరువలేనివి అని ఏదైనా సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసేవాడిని అలాంటి నాయకుడు మన మధ్యన లేకపోవడం అత్యంత బాధాకరమైన విషయం అని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఓవర్ లోడ్ తో వెళ్తున్న మట్టి లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

**ఓదెల/ పెద్దపల్లి జూన్ 04 (అక్షరం న్యూస్)**

పర్మిషన్ల పేరుతో విచ్చలవిడిగా అక్రమంగా పర్మిషన్ గోరంత తీసుకు వెళ్ళేది కొండంత అనే చందంగా నల్లమట్టి దందా నడుస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఇందుర్తి గ్రామం నుండి సుల్తానాబాద్ కు తరలిస్తున్న నల్లమట్టి లారీలను అడ్డుకున్న పోత్కపల్లి గ్రామస్తులు ఈ సందర్భంగా లారీ డ్రైవర్ల నుండి ట్రాక్సిటీ పర్మిషన్ తీసి పరిశీలించారు దాని మీద ఎలాంటి నియమ నిబంధనలు లేకపోవడంతో పలు విమర్శలకు తావిస్తుందని అభివృద్ధి పేరుతో అనేక చెరువుకుంట నుండి విపరీతమైనటువంటి నల్లబట్టి అక్రమంగా తరలిస్తున్నారని అదేవిధంగా పర్మిషన్లు గోరంత తీసేది కొండంత అని మండిపడ్డారు అభివృద్ధి అంటే ఇదేనా గ్రామంలో విపరీతమైనటువంటి లారీలు వెళ్తుంటే అనేకమైన దుమ్ము లేచి దుకాణ సముదాయాలను అమ్మేస్తున్నాయని అదే విధంగా విపరీతమైనటువంటి లోడ్ వల్ల రహదారులన్నీ శిథిలమవుతున్నాయని ఆరోపించారు పర్మిషన్ల పేరుతో చెరువు కుంటలన్నిటిని విపరీతంగా దోచుకుపోతున్నారని చెరువులో మట్టిని కూడా తరలిస్తూ చెరువులు పూర్తిగా మొరం కూడా తోడేస్తూ చెరువులను విధ్వంసం చేస్తున్నారని మళ్లీ చెరువులో నీళ్లు నిలవాలంటే కనీసం దగ్గర దగ్గర మూడు నాలుగు సంవత్సరాలయిన నల్ల మట్టి పేరుకుపోయి నీళ్లు నిలువ అయ్యే పరిస్థితి లేదని దీనివల్ల రైతులకు అనేకమైనటువంటి సాగునీరుకు ఇబ్బంది ఎదురవుతదని దీన్ని ఏ ఒక్క నాయకుడికి పట్టింపు లేదని కమిషన్ల కక్కుర్తి పడి మట్టిదంతా మొరం దందా విపరీతంగా నడుస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకొని ఈ అక్రమ మట్టి దందలు ఆపేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరు పృథ్వీరాజ్ వ్యాపారులు ఇరుకుల శ్రీనివాస్ పుల్లూరి శంకర్ పుల్లూరి భాస్కర్ పుల్లూరు కొండన్న



గర్రెపల్లి కిషన్ మాచర్ల శంకర్ ఆటో యూనియన్ అధ్యక్షులు రంగు ఆనంద్ మహేష్ తో పాటు రాజేందర్ లడ్డు అబ్బు రమేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు..

**రాజకీయాలకతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..**
**ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు..**
**ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీలో మంత్రి పొంగులేటి..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం : అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాలలో ఆనందం చూస్తుంటే తాను భావోద్వేగానికి లోనయ్యానని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్ట లేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు.

రూ. 22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పెట్టె ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నా మని అన్నారు. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

గత పాలకులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

రైతులకు దాదాపు రూ. 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు రూ. 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ. 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు.

ప్రస్తుతం ప్రజలకు అందించే ఇండ్లు మొదటి విడత మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని, ఏదులాపురం మున్సిపాలిటీ లో ప్రస్తుతం 520 మందికి ఇల్లులు మంజూరు చేసినట్లు, ఇంకా అర్హులున్నారని, వారికి కూడా ఇస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని మంత్రి తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు పలువురు మాట్లాడుతూ.... గత 10 సంవత్సరాల కాలంగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు మంజూరు కాలేదని, ప్రజా ప్రభుత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని అన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు... నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ..

**పేదలకు దేశంలో ఎక్కడా లేని విధంగా**
**సన్న బియ్యం సరఫరా..**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి..**
**ఖమ్మం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో**
**పర్యటించి పలు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ : పేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేటలో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం రూరల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దారేడు నుంచి కోటపాడు వరకు రూ. 4 కోట్ల 90 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని,



దారేడు నుంచి కోయచిలకకు రూ. 3 కోట్ల 74 లక్షలతో బీటి రోడ్డు మంజూరు చేశామని అన్నారు. దారెడు గ్రామానికి మొత్తం రూ. 8 కోట్ల రూపాయలతో రెండు రోడ్లను ఇందిరమ్మ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.

మద్దివారి గూడెం నుండి పోలిశెట్టి గూడెం వరకు రూ. 3 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న 2 కిలో మీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, వారం రోజులలో పనులు ప్రారంభం అవుతాయని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అన్నారు.

తీర్థాల నుండి మద్దివారిగూడెం వరకు రూ. 4 కోట్ల 29 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు రూ. 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 04 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలం పొరండ్లలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.....బీఆర్ఎస్ తెచ్చిన ధరణిలోని లొసుగులతో గ్రామాల్లో కొందరు భూఆక్రమణలకు తెగబడడంతో భూవివాదాలు మితిమీరి ఘర్షణలే కాక హత్యలకు దారితీసిన సంఘటలు కూడా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పదేళ్లుగా ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రవేపెట్టిన భూభారతితో రైతుల ఇబ్బందులు తొలగుతాయన్నారు.రైతులకు భూభారతి సర్వరోగ నివారణిగా పని చేస్తుందని పేర్కొంటూ ఎవరికైనా భూసమస్యలుంటే ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఉప తహసీల్దార్ రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేశ్, నాయకులు మోరపల్లి రమణారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన. ఏవో తాజుద్దీన్, ఎస్సై వెంకటకృష్ణ ..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /జూన్4 (అక్షరంన్యూస్)**
తల్లాడ పట్టణంలో ఉన్న విత్తన దుకాణాలను బుధవారం తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్, తల్లాడ ఎస్సై వెంకటకృష్ణతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా
విత్తన దుకాణదారులకు పలు సూచనలు చేశారు. విత్తనాలను అనుమతి ఉన్న కంపెనీ ల నుండి తెచ్చుకోవాలని పేర్కొన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పని సరిగా రశీదులు తీసుకొని దగ్గర పెట్టుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విత్తనాలు అమ్మకాలు జరపాలని, సీడ్ యాక్ట్ ప్రకారంగా రిజిస్టర్స్ నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు. విత్తనాల్లో తేడాలు ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు సిబ్బంది ఉన్నారు.

# నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు





## స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 04: ఇళ్లు లేని పేదలందరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని నిడిగొండ వెంకటేశ్వ ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన కార్యక్రమంలో మండలంలోని 540 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే మూడేళ్లలో నియోజకవర్గంలోని ఇళ్లు లేని పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే బాధ్యత నాదేనని, ఎవరు అందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను చూసి ఒర్వలేక అక్కసుతో ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, జనగామ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గోపి రామ్, మండల ప్రత్యేక అధికారి రాజేందర్ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్. తహసీల్దార్ మోహిన్ ముఖ్తబ, ఎంపిడివో శ్రీనివాసులు, లింగాల జగదీష్ చందర్ రెడ్డి,కోళ్ల రవి, మార్కెట్ డైరెక్టర్లు మహమ్మద్ భాషా మియా, తోటకూరి రమేష్, బండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువతను ఉద్యోగాలకు సన్నద్ధం చేయడానికి శిక్షణకు సన్నాహాలు

**భద్రాచలం జూన్ 04 (అక్షరం న్యూస్)**
ప్రభుత్వం ద్వారా ఉద్యోగ ప్రకటనలు వెలువడగానే గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఐటీడీఏ ద్వారా ఎస్సై, పోలీస్, డీఎస్సీ మరియు ఇతర గ్రూప్ వన్ పరీక్షలకు సన్నద్ధం చేయడానికి నిష్ణాతులైన కోచ్ లతో త్వరలో శిక్షణ ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం శిక్షణ తీసుకునే గిరిజన యువతి యువకులకు ఉచిత వసతి మరియు భోజనం సౌకర్యం, శిక్షణ నేర్పించే కేంద్రాలు వైటిసి, పిఈటిసి, ఎన్ఆర్ సి లోని ఖాళీగా ఉన్న రూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఐటీడీఏ ద్వారా వివిధ గ్రూపులకు నిష్ణాతులైన కోచ్ లు నియమించి వారు ఏ గ్రూపులలో పాల్గొంటారు. వాటికి సంబంధించిన పూర్తిస్థాయి శిక్షణ అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఉద్యోగానికి సంబంధించిన ప్రభుత్వ ప్రకటనలు వెలువడగానే తప్పనిసరిగా పూర్తిస్థాయి శిక్షణ అందిస్తామని అన్నారు. అనంతరం పిఎంఆర్ సి భవనంలో రెండవ విడత ఉద్దీపకం బుక్ లెట్స్ కు సంబంధించిన డాటా వివరాలను డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ను అడిగి తెలుసుకొని, ఈనెల 10 తేదీ వరకు పూర్తిస్థాయి డాటా తయారు కావాలని, రెండు రోజులు తప్పు ఒప్పులు సరిదిద్దిన తర్వాత వాటిని ప్రింటింగ్ పంపించి ఈనెల 25 వరకు అన్ని పాఠశాలలకు పంపించి విద్యార్థులకు అందజేయాలని అలాగే టీచర్లకు కూడా తప్పనిసరిగా రెండో విడత ఉద్దీపకం బుక్లెట్స్ ఇవ్వాలని, 50 బుక్లెట్లు పీఎంఆర్సి భవనంలో అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాంగణంలో నిర్మాణం చేపడుతున్న సెటిల్ కోర్ట్ మరియు ఇండోర్ క్రీడాస్థలంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి ఈ నెలాఖరు వరకు పూర్తిస్థాయిలో షటిల్ కోర్టు నిర్మాణం చేపట్టాలని, ఇండోర్ క్రీడా స్థలంకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి తనకు సమర్పించాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమేష్, క్రీడల అధికారి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం మండలం తాసిల్దార్ ను కలసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం తాసిల్దార్ దత్తు ప్రసాద్ రావు నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా బుధవారం ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అసిఫ్ పాషా రెండోవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి డివిజన్ లోని పలు సమస్యలు తాసిల్దార్ దత్తు ప్రసాద్ రావు కు తెలిపినట్లు అసిఫ్ పాషా తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీ లోని పలు డివిజన్ లోని సమస్యల గురించి వివరించడం జరిగిందని మేం తెలిపిన సమస్యలపై సానుకూలంగా స్పందించరని ఈ సందర్భంగా ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆసిఫ్ పాషా అన్నారు ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జి గుర్రాల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.



# న్యూట్రి మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించిన పిఓ

**భద్రాచలం జూన్ 04 (అక్షరం న్యూస్)**
యంఎస్ఎం ఈ యూనిట్ ద్వారా గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు నాణ్యతగా ఉండి అన్ని పదార్థాలు సమపాళ్లల్లో వేసి కొనుగోలుదారులకు సరసమైన ధరలకు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.
బుధవారం ఐటిడిఏ ప్రాంగణంలోని పిఈటిసి కాంప్లెక్స్ లో భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్ న్యూట్రి బిస్కెట్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. మహిళలు తయారు చేస్తున్న న్యూట్రి మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం మరియు గిరిజన మ్యూజియం ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో మిల్లెట్ బిస్కెట్ల షాపులు ఏర్పాటు చేసినందున ఎక్కువ శాతం సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు అలాగే పిఈటిసి కాంప్లెక్స్ లోనే స్టేట్ బ్యాంకు ఉన్నందున బ్యాంకుకు వచ్చే ప్రజలకు మ్యూజియం కూడా దగ్గరగా ఉన్నందున మ్యూజియం చూడ్డానికి వచ్చే సందర్శకులు తప్పనిసరిగా మిల్లెట్ బిస్కెట్లను కొనుగోలు చేస్తారని, అందుకు క్వాలిటీ తగ్గకుండా అన్ని పదార్థాలు సమపాళ్లల్లో వేసి తయారుచేసి అధిక ధరలకు అమ్మకుండా సరసమైన ధరలకు మాత్రమే సందర్శకులకు అందించాలన్నారు. మిల్లెట్ బిస్కెట్ లే కాకుండా ఇతర ఆహార పదార్థాలు కూడా నాణ్యతగా చేసి సందర్శకులకు అందించి తిరిగి మరల సందర్శకులు కొనుగోలు చేసేలా వారికి అవగాహన కల్పించాలని మహిళలకు సూచించారు. అనంతరం వారు తయారు చేసిన మిల్లెట్ మ్యాజిక్ బిస్కెట్లను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమేష్, జేడీఎం హరికృష్ణ, ఎం ఎస్ ఎం ఈ యూనిట్ మహిళలు లలిత నీలవేణి తదితరులు పాల్గొన్నారు.



# సమతా గ్రంథాలయానికి రెండు వేల రూపాయలు విరాళం

జ్యోతి నగర్ఎన్టిపిసి, జూన్ 4: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



ప్రముఖ సామాజిక సేవకులు, నటుడు కరోనా క్రియేషన్స్ అధినేత ,న్యూ ఇండియా పార్టీ రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు వేముల అశోక్ తన జన్మదిన సందర్భంగా సమతా గ్రంథాలయానికి 2000 రూపాయలు విరాళం ఫోన్ పే ద్వారా అందజేశారు. అనంతరం ఆయన చరవాణిలో మాట్లాడుతూ చిన్నారులకు జ్ఞానం పెంపొందించే కథల పుస్తకాలు విద్యా సంబంధిత పుస్తకాలు కొనుగోలు చేయమని సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల – నగేష్ లను కోరారు. వారి యొక్క అభీష్టం మేరకు పిల్లలకు సంబంధించిన అన్ని రకాల పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుతామని సమత గ్రంథాలయం నిర్వాహకురాలు దుర్గం ప్రమీల – నగేష్ తెలుపుతూ సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయం కమిటీ అందరి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు చల్లగా ఉంటూ ఎల్లప్పుడూ ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. గ్రంథాలయానికి విరాళం ఇచ్చినందుకు వేముల అశోక్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని

## మద్గుల్ చిట్టం పల్లి లో రక్త దాన శిబిరం

### ఒక్కరి రక్తదానం ఎంతోమంది ప్రాణాలు కాపాడుతుంది

### యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్





వికారాబాద్, జూన్ 4,అక్షరం న్యూస్ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తగాడి ఈశ్వర్ ఆధ్వర్యంలో మద్గుల్ చిట్టంపల్లి గ్రామంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో యువత 36 మంది రక్తమును వికారాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ డొనేట్ చేయడం చేశారు, సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని ఒక్క రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడిన వారం అవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య గౌడ్, అనంతరాములు,రమేష్,, రామకృష్ణారెడ్డి. నర్సింలు. రాములు. లాలయ. జంగయ్య. జాఫర్ పల్లి రాములు. శ్రీనివాస్, గ్రామంలోని నాయకులు యువ నాయకులు పాల్గొనడం జరిగింది

## మల్కాపూర్ లో రైతులకు భూభారతిపై అవగాహన కలిగించిన రెవెన్యూ సదస్సు





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి సమీపంలోని మల్కాపూర్ గ్రామంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో రైతులకు అనేక విషయాలపై అవగాహన కలిగించారు. భూములు రిజిస్ట్రేషన్ కాని వారిని దగ్గరనుంచి దరఖాస్తులు స్వీకరించారు. భూములకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు తమ దగ్గర ఉన్న ఆధారాలతో పచ్చి దరఖాస్తు సమర్పించుకోవాలని సూచించారు ఆయా దరఖాస్తులను అక్కడి పరిశీలించి తగిన పరిష్కారాన్ని సూచించారు. ఈ సదస్సులో ఎమ్మార్వో దాట్ల ప్రసాద్ రావు డిప్యూటీ తాసిల్దార్ ఈశ్వర్ కోటేశ్వరరావు గిర్దవార్ ఇంతియాజ రాజేందర్ సంపత్ కుమార్ రెవెన్యూ అధికారులు శ్రీవాణి చంద్రశేఖర్ తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.ఈ సదస్సు సందర్భంగా ఆర్డీవో గంగయ్యను గ్రామస్తులు శాలువాలతో సత్కరించారు.

# తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన ర్యాలీ

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్




రామగుండం పురపాలక సంఘం పరిధిలో ప్రజలు తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా ఎలా చేయాలి చెత్తగా మార్చేలా అందించాలని అంశంపై బుధవారం ర్యాలీ నిర్వహించారు.రామగుండం నగర పాలక సంస్థ ను 60 వార్డులుగా విభజిస్తూ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసినట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ తెలిపారు. ఈ మేరకు ముసాయిదా నోటిఫికేషన్ ప్రచురించి నగర పాలక సంస్థ కార్యాలయ%శీ% నోటీస్ బోర్డుపై ప్రదర్శనకు ఉంచినట్లు ఆమె తెలిపారు. ముసాయిదా కు సంబందించి ఆక్షేపణలు , సలహాలు , సూచనలు ఏవైనా ఉంటే ఈ నెల 11 వ తేదీ వరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.. నగరంలో రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న పశువులను వాటి యజమానులు వెంటనే తోలుకువెళ్లాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. ప్రదాన రహదారుల వెంబడి పశువులు తిరుగుతుండడంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఏర్పడుతున్నదని అన్నారు. రోడ్లపై తిరుగుతున్న పశువులను గుర్తించి గోశాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కావున తమ పశువులను తీసుకెళ్ళి యజమానులు సహకరించాలని కోరారు. చెత్త బయట వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా బుధవారం మేడిపల్లి సెంటర్ , అన్నపూర్ణ కాలనీ తదితర ప్రాంతాల్లో " తడి చెత్త , పొడి చెత్త వేరు చేయడం %-% ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించడం" పై ప్రజల్లో అవగాహన కల్పించడానికి మెప్మా ఆద్వర్యంలో స్వశక్తి మహిళలతో ర్యాలీ నిర్వహించారు. తడిచెత్తను పచ్చ రంగు




డబ్బాలో , పొడి చెత్తను నీలం రంగు డబ్బాలో , ప్రమాదకరమైన చెత్తను ఎర్ర రంగు డబ్బాలో వేసి అందించాలని కోరారు. ఈ ర్యాలీలో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు శ్వేత , ఊర్మిళ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , ఆర్ పి లు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి రామగుండంలో ఘనంగా ముగిసిన గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్ వేడుకలు





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గత నెల రోజులుగా ఎన్టిపిసి రామగుండంలో నిర్వహిస్తున్న బాలికాశాధికారకత మిషన్ శిక్షణ శిబిరాన్ని బుధవారం ఎన్టిపిసి టౌన్షిప్ లోని కాకతీయ ఫంక్షన్ హాల్ ల ఘనంగా ముగింపు వేడుకలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలల నుండి ఎంపికైన 120 మంది బాలికలకు సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా 28 రోజులపాటు నిర్వహించిన ఈ రెసిడెన్షియల్ వర్క్షాప్, వారి ఆత్మవిశ్వాసం, విజన్, నాయకత్వ లక్షణాలను మెరుగుపరిచేలా శిక్షణ ఇచ్చారు.ఈ ముగింపు కార్యక్రమం ఆర్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభంతో మొదలై, పెద్దపల్లి కలెక్టర్ – జిల్లా మేజిస్ట్రేట్ కొయ శ్రీ హర్ష, ప్రధాన అతిథిగా, దీపప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అతిథులుగా ఎన్టీపీసీ రామగుండం %ఌ% తెలంగాణ ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత, సెంట్రల్ ద్వైపాక్షిక కమిటీ సభ్యుడు బాబర్ సలీమ్ పాషాఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన మ్యూజిక్ వీడియోను ఆవిష్కరించారు, ఇది వర్క్షాప్లోని బాలికల కార్యకలాపాలను, వారి ప్రగతిని ప్రతిబింబించేలా రూపొందించబడింది.సాంస్కృతిక కార్యక్రమంలో బాలికలు నాట్య ప్రదర్శనలు, కరాటే డెమోన్స్ట్రేషన్లు, యోగా ప్రదర్శనలు, ప్రసంగాలు, మరియు "బేటీ బచావో, బేటీ పడావో" సందేశంతో కూడిన నాటికతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకర్షించడమే కాక, ప్రేరణను అందించాయి.శ్రీమతి రాఖీ సమంత, బాలికలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, "మీరు డాక్టర్లు, ఐఏఎస్ అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు కావచ్చు. మీపై విశ్వాసం ఉంచుకుని, మీరు ఎదగడానికి మీ తల్లిదండ్రులు మద్దతుగా నిలవాలి," అంటూ మనోబలాన్ని నూరిపోశారు.ప్రాజెక్టు అధిపతి చందన్ కుమార్ సమంత, "ఈ 28 రోజుల్లో బాలికలలో జరిగిన మార్పు గర్వకారణం. మీలో కనిపిస్తున్న ఆత్మవిశ్వాసం, అంకితభావం అభినందనీయం," అన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళా సమితి, కోఆర్డినేటర్లు, వాలంటీర్లు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది సేవలను అభినందించారు.కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, చేపట్టిన ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, "ఇవి నిజమైన సమాజ మార్పు సూచికలు. ఈ బాలికలు ప్రతిభావంతులై, భవిష్యత్తులో పెద్ద విజయాలు సాధిస్తారు," అన్నారు.ముగింపులో సర్టిఫికెట్లను ప్రధాన అతిథులు పంపిణీ చేశారు.






ఈ వర్క్షాప్లో ఇంగ్లీష్, హిందీ, గణితం, సైన్స్, కంప్యూటర్ లిటరసీ వంటి అకడమిక్ అంశాలతో పాటు జీవన నైపుణ్యాలు, నృత్యం, కరాటే, యోగా, ఆరోగ్య చైతన్యం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. అలాగే మెన్స్ట్రువల్ హైజీన్, పోషణ, వ్యక్తిగత భద్రత, టైం మేనేజ్మెంట్, కెరీర్ అవగాహన వంటి కీలక అంశాలపై నిపుణుల సానుకూల దృష్టితో శిక్షణ పొందారు.అదనంగా, ఈ వర్క్షాప్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10 మంది బాలికలను టౌన్షిప్ పాఠశాలల్లో చేర్పించనున్నారు, తద్వారా వారి విద్యార్థి జీవితానికి మెరుగైన వాతావరణం కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి ఉన్నతాధికారులు, దీప్తి మహిళా సమితి సభ్యులు, యూనియన్ ప్రతినిధులు, సిఐఎస్ఎఫ్, బాలికలు, వారి తల్లిదండ్రులు, స్థానిక మీడియా ప్రతినిధులు, మరియు ఉద్యోగులు పాల్గొన్నారు. మొత్తం 500 మందికి పైగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



# ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం ఎమ్మెల్యే విజ్జన్న





**ఓదెల/ పెద్దపల్లి జూన్ 04(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని గుండ్ల పల్లె గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అదేవిధంగా ఎనిమిది లక్షలు నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి పేదవాడి సంతోషమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు అదేవిధంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ఉద్దేశం అని పెద్దపల్లి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయినాయని ఇదే గ్రామంలో 25 ఏళ్ల మంజూరు కాక 15 నెలలకు ముగ్గులు పోయడం జరిగిందని స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద 8 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేసుకోవడం జరిగిందని అదేవిధంగా 15 నెలల కాలంలో ఈ గ్రామంలో 40 లక్షల సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని ఈ గ్రామంలో ప్రతి గల్లీకి సిసి రోడ్ నిర్మించడమే తో పాటు డ్రైనేజీ నిర్మాణం కూడా దశాల వారిగా చేపడతామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి కళ అని పేదవాడికి అన్ని విధాల అన్ని సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి తిరుపతి ఎంపీఓ ఎండి పాషా మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి ముప్పాల శంకర్ పెద్దిరెడ్డి రఘుపతి రెడ్డి పడాల రాజు ఆకుల మహేందర్ చీకట్ల మొండయ్య రెడ్డి రజనీకాంత్ నోముల సాగర్ రెడ్డి పిట్టల రవికుమార్ యాదగిరి సమ్మయ్య తోపాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# పండుగలను అందరు సంతోషంగా ప్రశాంతంగా జరుపుకోవాలి

## రాబోవు బక్రీద్ సందర్భంగా పీస్ కమిటీ మీటింగ్ నిర్వహణ: డిసీపీ పెద్దపల్లి కర్ణాకర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రాబోయే బక్రీద్ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ పర్యవేక్షణ లో గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో గోదావరిఖని 1 టౌన్, గోదావరిఖని 2 టౌన్ మరియు రామగుండం సర్కిల్ పరిధిలోని ముస్లిం, హిందూ, క్రిస్టియన్ మత పెద్దల తో శాంతి సమావేశం (పీస్ కమిటీ) ఏర్పాటు చేశారు.

ఈ సమావేశం కు పెద్దపల్లి డీసీపీ పి. కర్ణాకర్ ముఖ్య అతిథులు గా హాజరై హిందూ, ముస్లిం మత పెద్దలతో మాట్లాడి పోలీసుల తరుపున సూచనలు, సలహాలను తప్పకుండా పాటించాలని డీసీపీ కోరారు. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో హిందూ ముస్లిం సోదరులు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ముందుకు వెళుతున్నారని తెలిపారు. ఆయా మతస్తులు పండుగ సందర్భాల్లో అందరు కలిసి కుటుంబ సభ్యులుగా పాల్గొంటున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ....బక్రీద్ సందర్భంగా పశువుల రవాణాలను అనుమతి లేకుండా వెటర్నరీ డాక్టర్ సర్టిఫికెట్ లేకుండా ఎటువంటి ఆవుల రవాణా చేయకూడదు.పశువుల కాళేబరాలను, పశువుల వ్యర్థాలను బయట పడేయకుండా మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసే డిస్పోజల్ వాహనాలు, కవర్ లలో మాత్రమే వేయాలి. అనుమతి లేకుండా ప్రజలకి ఇబ్బంది కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాలలో పశువుల వధ చేసే వారిపై, మరియు పశువులను అక్రమంగా రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొంతమంది యువత బక్రీద్ సందర్భంగా అతి ఉత్సాహంతో సోషల్ మీడియాలో వదంతులు ప్రచారం చేసి అల్లర్లు గొడవలు పాల్పడే విధంగా కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పశువుల అక్రమ రవాణా జరిగే అవకాశం ఉండే ప్రాంతాలలో విస్తృతమైన పెట్రోలింగ్ చేయడం జరుగుతుంది అన్నారు. పశువుల అక్రమ రవాణా జరుగుతుందని కొంతమంది చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోరాదని, చట్టానికి ఎవరూ అతీతులు కాదని, తమంతట తాముగా వెళ్లి వాహనాలను ఆపడం గాని పరిశీలించడం గాని చేసి అనవసర ఉద్రిక్తతలకు కారణమైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఏదైనా సమాచారం ఉన్నట్లయితే స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ – 100కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. మత ఘర్షణల కలిగేలాగా సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా, సోషల్ మీడియాలో మతాలను, కులాలను, ఒకరినొకరు కించపరుస్తూ గాని , లేనిపోని అబద్ధపు పుకార్లను సృష్టించి ఎవరైనా సోషల్ మీడియా లో పోస్టులు పెడితే వారిపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుంది. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా అభ్యంతరకర పోస్టులు వచ్చిన ప్రజలు అట్టి పోస్టులను చూసిన వెంటనే ప్రతిస్పందించకుండా, సంయమనం పాటిస్తు అట్టి పోస్టుల్లో నిజానిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని, సామాజిక మాధ్యమంల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని ముందుగా ఎటువంటి సమాచారం తెలిసినా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలి సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లఘించి ఆవులు, లేగదూడలను అమ్మినట్లయితే సంబంథ వ్యక్తులపై చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు. పండుగ సందర్భంగా ప్రజలు శాంతియుతంగా, ఒకరితో ఒకరు కలసిమెలసి ఉండాలి. చట్టవ్యతిరేక కార్యకలాపాలు, ప్రజా శాంతికి భంగం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని గుర్తుంచుకోవాలి. పండుగను సంతోషంగా మరియు ప్రశాంతంగా జరుపుకోవాలి. ఈ సమావేశంలో గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టౌన్ ఎస్ఐ లు రమేష్, భూమేష్, ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్సై సంధ్యారాణి, హిందూ ముస్లిం క్రిస్టియన్ మత పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పచ్చదనాన్ని పెంచండి అంటూ క్రై (సిఆర్ వై) సంస్థ పిలుపు..

**ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటాలి ..బీపీ నాయక్**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 /వైరా (అక్షరంన్యూస్)**
బోనకల్: పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మనుషులకు ఈ భూమ్మీద మనుగడ అని బీపీ నాయక్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ప్రముఖ ఎన్జీవో క్రై (చైల్డ్ రైట్స్ అండ్ యు) సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ సంరక్షణ మరియు పచ్చదనం గురించి ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు, నాయక్ భరోసా వ్యవస్థాపకులు బీపీ నాయక్ పాల్గొన్నారు. అనంతరం పచ్చదనం పెంచడం కొరకు మరింత చొరవ తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ బాలబాలికల చేత మొక్కలు నాటడం కార్యక్రమం మరియు చెట్ల పెంపకం విత్తనాభివృద్ధి వంటి అంశాలను విద్యార్థులకు నేరుగా బోధించడం ద్వారా క్రై సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. మన భూమిని పచ్చగా, స్వచ్ఛంగా ఉంచేందుకు కృషి చేద్దాం. చెట్లు నాటడం, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, శుభ్రమైన శక్తిని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుదాం. ప్రకృతిని సంరక్షించడం మనందరి బాధ్యత! రేపటి తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన భూమిని అందిద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రై సంస్థ రాణి నిర్వాహకులు బాల బాలికలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్స్ పత్రాలు అందజేత..



**హుస్నాబాద్/సిద్దిపేట జూన్ 05(అక్షరం న్యూస్)**
అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాంద్రాల దాము ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారదర్శకంగా ఇండ్లు లేని వారికే ఇందిరమ్మ ఇండ్లు అందించామని తెలియజేశారు. గ్రామానికి ఇంకా వందకు పైగా ఇండ్లు తీసుకొస్తామని, దశలవారీగా ప్రతి ఒక్కరికి ఇండ్లు అందించే బాధ్యతనాదన్నారు. గౌరవెల్లిలో గత కాంగ్రెస్ పాలనలో వచ్చిన ఇండ్లు తప్ప, గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఇండ్లు రాలేదని తెలియజేశారు. మళ్లీ ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజలకు ఇండ్లు అందిస్తున్నామని తెలియజేశారు. అంతేకాకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ అందిస్తోందని తెలియజేశారు. అంతేకాకుండా అక్కన్నపేట మండలాన్ని రాష్ట్రంలోనే భూభారతి పైలెట్ ప్రాజెక్టుగా సెలెక్ట్ చేసిన ఘనత పొన్నం ప్రభాకర్ కి దక్కిందన్నారు. కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రాని వారెవరు బాధపడకూడదని, వారందరికీ మరో విడతలో తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నిర్మల, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ ఎంపిటిసి బైరగోని శ్రీనివాస్, మంద పరశురాం, కుంచం కనకయ్య, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

# జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతల ఔదార్యం అన్నదాన ..

## జనహిత అన్నపూర్ణ అన్నదానం



**బెల్లంపల్లి, జూన్ 04 ( అక్షరం న్యూస్)**
బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 342 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు 342 వ సారి దాత జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం లో భాగంగా పేరు తెలపడం ఇష్టం లేని జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత గార్లు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, సహాయ కార్యదర్శి ఆడే సురేందర్, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, పాతకాల కుమార్, నిచ్చకోల సాయి ఈశ్వర్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై వెంకటకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 /తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ స్థానిక పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్.వెంకటకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి కప్పి సన్మానించారు. ఆయన కుశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, మరియు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, ధూపాటి రవి కిషోర్ రాజు తదితరులు ఉన్నారు.

# ఈనెల 6న వైరాలో బాణోత్ మదన్ లాల్ సంతాప సభ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4/ వైరా (అక్షరంన్యూస్)**
వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ సంతాప సభను నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈనెల 6 శుక్రవారం నాడు వైరా రింగ్ రోడ్డు వద్ద ఈ సంతాప సభను నిర్వహించనున్నారు. అన్ని రాజకీయ పార్టీలను ఈ సంతాప సభకు ఆహ్వానిస్తున్నారు ,బిఆర్ఎస్ శ్రేణులు మదన్ లాల్ అభిమానులు ,ప్రతి ఒక్కరు ఈ సంతాప సభలో పాల్గొనాలని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు సంతాప ప్రారంభం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలను వంచిస్తున్న పాలకులు ప్రజా సమస్యలు పరిష్కరించాలి..

### సిపిఐ నేత జానిమియా



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 (అక్షరంన్యూస్)**

మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి పేదలను వంచించిన పాలకులకు తగిన బుద్ధి చెప్తామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు షేక్ జానీమియా ప్రభుత్వా న్ని హేచ్చ రించారు. స్థానిక ఖమ్మం గిరి ప్రసాద్ భవన్ లో రఘునాథపాలెం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం గిరిప్రసాద్ భవన్ లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జానిమియా మాట్లాడుతూ. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని గద్దెనెక్కి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్నా, ఆరు గ్యారెంటీలలో ఒక గ్యారెంటీ కూడా అమలు కాలేదని ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలతో పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొత్తగా రాజీవ్ యువ వికాసం పేరుతో యువకులను మభ్యపెట్టి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని పేరుతో యువకులను విస్మరించారని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలకు కాకుండా ఇందిరమ్మ కమిటీలు సూచించిన వారికే ఇండ్లు మంజూరు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేనియెడల ప్రభుత్వంపై ఆందోళనకు సంసిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్. మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు. మండల సహాయ కార్యదర్శి భాగం ప్రసాద్ నాయకులు జూల వెంకటేశ్వర్లు. పల్లెలపాటి నాగేశ్వరరావు. బోడ చిన. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి

### -ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూన్ 04:** కాంగ్రెస్ ను గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు రెట్టింపు. ఉత్సాహంతో పని చేయడంతో పాటు సంస్థాగత నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని నిడిగొండ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల విస్తృత స్థాయి. సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ పరిశీలకులు లింగం యాదవ్ హాజరై మాట్లాడారు. సమావేశానికి మండలంలోని నాయకులతో పాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్తోనే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధన, రాజ్యాంగ పరిరక్షణ సాధ్యమవుతుందని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యే వరకు అందరూ సైనికుల్లా అంకిత భావంతో పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి అధ్యక్షుల ఎంపికలో సీనియార్టీతో పాటు సమర్థతను గీటురాయిగా తీసుకోవాలని, వారితో పార్టీకి లాభం జరుగాలి తప్ప వారు పార్టీకి భారం కాకుండా చూసుకోవాలని పార్టీ పరిశీలకులకు సూచించారు. పార్టీలో కొత్త పాత అనేది లేదని, ఎవరు పది మందిని కదిలిసా రో. ఎవరు పది ఓట్లు సంపాదిస్తారో వాళ్లే నాయకులవుతారని. పార్టీకి కావాల్సింది పని చేసే వాళ్లు, ప్రజల మన్ననలు పొందే వాళ్లని స్పష్టం చేశారు. నీటి పారుదల, వైద్యం, విద్య, సంక్షేమ కార్యక్రమాల ఎజెండాతోనే ముందుకు వెళ్తున్నాని. అందులో భాగంగానే నియోజక అభివృద్ధి కోసం సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో రూ.850 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయని అన్నారు. రాబోయే రెండు సంవత్సరాలలో నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు రెండు పంటలకు సరిపోను గోదావరి జలాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని అన్నారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాం గ్రెస్ జెండాఎగురవేసి,నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచు కోట అని నిరూపించుకోవాలని అన్నారు. సమావేశంలో జిల్లా గ్ర%శీ%థాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొనాసీ క్రాంతికుమార్, ఫ్యాక్స్ చైర్మన్ అయితజయరాములు, రాపోలు రామ్మూర్తి, లింగాజీ, మేకల వరలక్ష్మి నరేందర్, ఎండి. బాషమియా, తోటకూరి రమేష్, పర్మ సిద్దేశ్, బంద కుమార్, గాదె వ హేందర్ రెడ్డి, కావటి భాస్కర్, నీలం యువరాజ్, కడారి రవి. మహమ్మద్ షబ్బీర్ మియా, రంగోజు ఈశ్వరయ్య, కొలపాక మల్లేష్, గుగులోతు కొంరెల్లి పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారం కోసంమే భూ భారతి

### - జనగామ జిల్లా కలెక్టర్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూన్ 04:**

రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్ లో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల వివరాలను తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. సాదాబైనామా, వారసత్వంకు సంబందించి 59 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని, భూ భారతి ద్వారా రైతులకు భూహక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యముని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోహిన్ ముఖ్తబ, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఆర్ ఐ లు రవీందర్, శరత్, సర్వేయర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# విశ్వకర్మ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలి..

### బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
### పథకం అమలులో అలసత్వం తగదు...
### సంబంధిత అధికారులతో పర్యావేక్షణ జరపండి...
### డిఆర్ఓకు వినతిపత్రం సమర్పించిన బిజెపి శ్రేణులు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4( అక్షరంన్యూస్)**

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బడుగు, బలహీనవర్గాల వారిలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. విశ్వకర్మ పథకం ద్వారా 18 వర్గాలకు చెందిన చేతివృత్తిదారులకు జీవనోపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా రెవిన్యూ అధికారి(డిఆర్ఓ) పద్మజకు బిజెపి శ్రేణులు బుధవారం వినతిపత్రాన్ని సమర్పించాయి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ 18 వర్గాలకు చెందిన చేతివృత్తిదారులకు శిక్షణతో పాటు అలవెన్సులు అందజేయాలని, దాంతో పాటు శిక్షణ పూర్తయిన తర్వాత రూ.1 లక్ష లోను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ముఖ్యంగా సరిపడా శిక్షణ కేంద్రాలు లేకపోవడంతో పాటు బ్యాంకర్లు నిర్లక్ష్య ధోరణితో పథకం అమలుకు నోచుకోలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికీ ఉపాధి కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకం అధికారుల అలసత్వంతో నిర్వీర్యమవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులతో పర్యావేక్షించి, శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు బ్యాంకర్లు రుణాల మంజూరు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక శిక్షణ పూర్తి చేసుకున్న వారి పట్ల బ్యాంకర్లు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని, బ్యాంకర్ల నుండి పిలుపురాకపోవడంతో రుణాలు మంజూరు కాక అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దాంతో పాటు సుమారు రూ.1లక్ష మంజూరు చేయాల్సిన బ్యాంకు రుణం కేవలం రూ.50,000 మాత్రమే మంజూరు చేయడంతో నిధులు సరిపోక లబ్ధిదారులు శిక్షణ సమయంలో నేర్చుకున్న నైపుణ్యాన్ని వదిలేసుకునే పరిస్థితి ఏర్పడిరదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 11వేల పైచిలుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, సగం మందిని కూడా ఎంపిక చేయలేదని, ఇప్పటికైనా అధికారులు శ్రద్దపెట్టి అర్హులందరినీ ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు టూల్ కిట్స్, ట్రైనింగ్ అలవెన్సులు, రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మందడపు సుబ్బారావు, జ్వాల నర్సింహారావు, దొంతు నర్సింహారావు, రవి రాథోడ్, బోయినపల్లి చంద్రశేఖర్, బండారు నరేష్, ఆర్‌విఎస్.యాదవ్, ఈదుల భద్రం, అంకతి పాపారావు, నాగేశ్వరరావు, రామారావు, వెంకట్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 04 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలం, పోత్కపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజుల ఆరాధ్య దైవమైన . పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అదే విధంగా అబ్బిడిపల్లి గ్రామంలో బీరన్న కామారావతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే విజయరమణారావుకు ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా శాలలతో సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన అమ్మవార్లను ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించుకున్న పలువురు కుల పెద్దలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ అమ్మవారు అందర్నీ సుఖ సంతోషాలతో ఉంచాలని కోరడం జరిగిందని రాబోయే రోజుల్లో ఆలయాన్ని ఇంకా అభివృద్ధి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు అంబాల కొమరయ్య రెడ్డి రజనీకాంత్ పడాల రాజు మండల యువజన అధ్యక్షులు శిరిశెట్టి రాహుల్ గౌడ్ తో పాటు అబిడి పల్లె గ్రామానికి చెందిన సురేష్ కత్తులు నరసింహారెడ్డి తోపాటు నాయకులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం ఓదెల తాసిల్దార్ ధీరజ్ కుమార్


**ఓదెల/ పెద్దపల్లి జూన్ 04 (అక్షరం న్యూస్) ,**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతుందని ఓదెలా తాసిల్దార్ ధీరజ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొలనూరు రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూభారతి సదస్సులో ఆయన మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టమును అందరు సద్వినియోగం చేసుకోవాలని ఏదైనా సమస్య ఉంటే నేరుగా దరఖాస్తు చేసుకొని పరిష్కారానికి చోరువచూపాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కోమిరే లో జరిగిన భూ భారతి సదస్సులో డిప్యూటీ తాసిల్దార్ సతీష్ రావు ఆధ్వర్యంలో భూ సమస్యల పరిష్కారం కోసం రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కొలనురులో జరిగిన భూభారతి సదస్సుకు 93 దరఖాస్తులు, కొమిర గ్రామంలో 7 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దారు ధీరజ్ కుమార్ తెలిపారు.

# వివాహా వేడుకలు

## మాజీ ఎమ్మెల్యే దాసరి



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 04 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని మడక గ్రామంలో బిఆర్ఎస్ నాయకుడు గోషిక లింగమూర్తి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ నాయకులు గుండేటి ఐలయ్య,ఆవుల రవీందర్,గోషిక స్వామి,అంబాల కుమార్,సంపత్,నరేష్, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# పండుగలు సోదర భావం తో నిర్వహించుకోవాలి: సీఐ నరేష్



**మద్నూర్ /జూన్ 04( అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

మద్నూర్ పోలీస్ స్టేషన్ కేంద్రంలో బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి కమిటీ నిర్వహించడం జరిగిందని ఎస్. ఐ. కొండా విజయ్ తెలిపారు. బుధవారం రోజున స్టేషన్ ఆవరణలో మండల అన్ని వర్గాల వారు శాంతి కమిటీకి హాజరు కావడం జరిగింది. సమావేశంలో బిచ్కుంద సీ. ఐ. నరేష్ మాట్లాడుతూ పండుగలు శాంతియుతంగా, సోదర భావం తో కలిసి మెలిసి భిన్నత్వంలో ఏకత్వం ఏర్పడే విధంగా పండుగలు జరుపుకోవాలని కోరారు. బక్రీద్ పండుగ సందర్భంగా చట్టలకు లోబడి బక్రీద్ పండుగ నియమాలు, నిబంధనలను పాటిస్తూ పండుగ జరుపుకోవాలని కోరారు. గోవదా నిషేధం ఉండటం మూలంగా చట్టాలను అతిక్రమించారాదని తెలిపారు. సోషల్ మీడియా, వాట్సాప్ లో వచ్చే పుకార్లను నమ్మరదాని తెలిపారు. చట్టాలను ఎవరు కూడా ఉల్లాంఘించారాదని తెలిపారు. ఎవరైనా చట్టాలను ఉల్లాంగించుతే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వం కేవలం ప్రపంచంలో ఏకైక దేశం భారత దేశం అనీ తెలిపారు. అన్ని వర్గాల వారు సోదర భావం తో పాటు ప్రతి పండుగలు భక్తి శ్రద్దలతో వారి యొక్క సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ పండుగలు ఉత్సాహంగా, ఉల్లాసంగా కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. శాంతి సమావేశంలో లో ఆయా వర్గస్థులు, ఆయా పార్టీల వారు శాంతి కమిటీని ఉద్దేశించి స్నేహ పూరిత, సోదర భావం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, హన్మాండ్లు స్వామి చౌలవార్, వాటనల్ వార్ రమేష్, బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు తుకారాం, మైనారిటీ నాయకుడు జావీద్ పటేల్, బషీర్, గోశాల అధ్యక్షుడు సంజు, మస్జీద్ సదర్ ఏజాస్ ఖాన్, మైనారిటీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బొబ్బర్లను రోజూ ఉడకబెట్టి తింటే ఇన్ని లాభాలా..?



ఏదైనా పండుగలు లేదా శుభ కార్యాల సమయంలో చాలా మంది గారెలు తయారు చేసి తింటుంటారు. మొక్కజొన్న, బొబ్బర్లు, పెసలు, మినుములు వంటి వాటితో గారెలను తయారు చేస్తారు. కొన్ని ప్రాంతాలకు చెందిన వారు వీటినే వడలు అని కూడా పిలుస్తారు. అయితే గారెల తయారీకి ఎంచుకునే పప్పును బట్టి గారెల రుచి మారుతుంది. ఈ క్రమంలోనే చాలా మంది బొబ్బర్లను గారెలకు ఉపయోగిస్తుంటారు. ఇవి చాలా రుచిగా ఉంటాయి. అయితే బొబ్బర్లను వాస్తవానికి ఉడకబెట్టి రోజూ తినవచ్చు. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. బొబ్బర్లను ఉడకబెట్టి రోజూ ఒక కప్పు మోతాదులో స్నాక్స్ రూపంలో తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇవి పలు వ్యాధులను నయం చేస్తాయని వారు అంటున్నారు.

ప్రోటీన్లు సమృద్ధిగా..బొబ్బర్లలో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక నాన్ వెజ్ తినలేని వారు బొబ్బర్లను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి కండరాలకు శక్తిని అందిస్తాయి. దీంతో శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. కండరాల నిర్మాణం జరుగుతుంది. రోజూ శారీరక శ్రమ లేదా వ్యాయామం అధికంగా చేసేవారు బొబ్బర్లను తింటుంటే కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతారు. దీంతో మళ్లీ చురుగ్గా పనిచేస్తారు. బొబ్బర్లను ఒక కప్పు మోతాదులో ఉడకబెట్టి తింటే చాలు ఏకంగా 13 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. కనుక ప్రోటీన్లకు వీటిని చక్కని వనరుగా చెప్పవచ్చు.

జీర్ణ సమస్యలకు..బొబ్బర్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి వంటి సమస్యలు తగ్గేలా చేస్తుంది. బొబ్బర్లను ఆహారంలో భాగం చేసుకుంటే వాటిలో ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు నియంత్రణలో ఉండేలా చేస్తుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా బొబ్బర్లను ఆహారంలో భాగం చేసుకోవాలి. దీంతో ఎంతో మేలు జరుగుతుంది. బొబ్బర్లలో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయేలా చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

షుగర్ ఉన్నవారికి..బొబ్బర్ల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువగా ఉంటుంది. కనుక వీటిని తిన్న వెంటనే షుగర్ లెవల్స్ పెరగవు. అందువల్ల మధుమేహం ఉన్నవారు సైతం బొబ్బర్లను నిరభ్యంతరంగా తినవచ్చు. పైగా వీటిలో ఉండే ఫైబర్ షుగర్‌ను తగ్గిస్తుంది. డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతుంది. బొబ్బర్లలో ఫోలేట్ (విటమిన్ బి9) అధికంగా ఉంటుంది. ఇది గర్భిణీలకు ఎంతో మేలు చేసే పోషక పదార్థం. దీంతో శిశువు ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పుట్టుక లోపాలు రాకుండా నివారించవచ్చు. శిశువుల్లో రక్తహీనత వంటి సమస్యలు రాకుండా చూస్తుంది. బొబ్బర్లను ఆహారంలో భాగం చేసుకుంటే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి.

# క్యాబేజీతో ఇన్ని లాభాలు ఉన్నాయని మీకు తెలుసా..? ఎన్నో వ్యాధులను నయం చేస్తుంది..!



అంటే చాలా మంది అంతగా ఆసక్తిని చూపించరు. క్యాబేజీతో మనం పప్పు, వేపుడు, పచ్చడి వంటివి చేస్తుంటాం. చైనీస్ ఫాస్ట్ ఫుడ్ వంటకాల్లో క్యాబేజీని అధికంగా ఉపయోగిస్తారు. క్యాబేజీతో సూప్ తయారు చేసి తాగవచ్చు. అయితే క్యాబేజీ మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు క్యాబేజీలో ఉంటాయి. క్యాబేజీని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. క్యాబేజీతో సూప్ తయారు చేసి ఒక కప్పు మోతాదులో ఉదయం సేవించవచ్చు. లేదా ఒక కప్పు మోతాదులో క్యాబేజీ జ్యూస్‌ను కూడా తాగవచ్చు. క్యాబేజీని బాగా శుభ్రం చేసిన తరువాత మాత్రమే జ్యూస్ లేదా సూప్ తయారు చేసుకుని తాగాలి. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.

ఎముకలు దృఢంగా..క్యాబేజీలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం జరగకుండా ఆపవచ్చు. విటమిన్ కె ఎముకలను దృఢంగా మారుస్తుంది. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్ సమస్య రాకుండా అడ్డుకోవచ్చు. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. సులభంగా విరిగిపోకుండా చూసుకోవచ్చు. క్యాబేజీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తుంది. కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. గర్భిణీలకు..క్యాబేజీలో ఫోలేట్ (విటమిన్ బి9) అధికంగా ఉంటుంది. ఇది కణాల నిర్మాణం, అభివృద్ధికి దోహదం చేస్తుంది. డీఎన్ఏ కు తోడ్పడుతుంది. ఎర్ర రక్త కణాలు తయారు అయ్యేలా చేస్తుంది. దీంతో గర్భిణీలకు ఎంతో మేలు జరుగుతుంది. శిశువు ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పుట్టుక లోపాలు రాకుండా నివారించవచ్చు. క్యాబేజీలో విటమిన్ బి6, బి1, బి3 స్వల్ప మొత్తాల్లో ఉంటాయి. విటమిన్ బి6 వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. క్యాబేజీలో మాంగనీస్, పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, ఐరన్, ఫాస్ఫరస్ తదితర మినరల్స్ కూడా అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో అనేక విధులు సక్రమంగా నిర్వహించబడేందుకు దోహదం చేస్తాయి. దీంతో మనం ఆరోగ్యంగా ఉంటాం. రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

గుండె ఆరోగ్యానికి..క్యాబేజీలో ఆంథో సయనిన్స్, ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. క్యాబేజీలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి ఆర్థరైటిస్ నొప్పులు, వాపుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. క్యాబేజీని తినడం వల్ల అందులో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం నుంచి బయట పడవచ్చు. క్యాబేజీని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అల్సర్లు నయం అవుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. క్యాబేజీలను తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఇలా క్యాబేజీ వల్ల ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

# తాడాసన వాకింగ్..



నడక, యోగా.. ఈ రెండు అలవాట్లు ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. యోగాతో కలిపి కూడా నడకను కొనసాగించొచ్చని నిపుణులు చెబుతున్నారు. అందులోనూ 'తాడాసన వాకింగ్'తో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు.

ఎలా చేయాలి?తాడాసన వాకింగ్ అంటే.. యోగాలోని తాడాసనం వేస్తూ నడవడమే! ముందుగా నిటారుగా నిలబడి, పాదాలను ఒకదానితో ఒకటి కలిపి ఉంచాలి. చేతులను శరీరానికి అతికినట్లుగా ఉంచాలి. తల, వెన్నెముకను నిటారుగా ఉంచి.. నడక సాగించాలి. నడిచేటప్పుడు కాళ్లను క్రమంగా ముందుకు, వెనుకకు కదిలిస్తూ నడవాలి. నడిచేటప్పుడు శ్వాస పీల్చుకుంటూ ఒక అడుగు ముందుకు వేసి.. శ్వాస వదులుతూ మరొక అడుగు వేయాలి. అనేక ప్రయోజనాలు..నడక గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. హృదయ సంబంధ సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. తాడాసన వాకింగ్‌తో శరీరంలోని అన్ని కండరాలూ కదులుతాయి. రెగ్యులర్‌గా చేస్తే.. కండరాలు బలపడతాయి. తాడాసనంతో వెన్ను వంగిపోకుండా.. నిటారుగా ఉంటుంది. వెన్ను నొప్పితోపాటు వెన్నెముక సమస్యలూ తగ్గుతాయి. ఎత్తు పెరగడంలోనూ ఈ వ్యాయామం సాయపడుతుంది. క్రమం తప్పకుండా చేస్తే.. ఎత్తు తక్కువగా ఉన్న పిల్లల హైట్ పెరిగే అవకాశం ఉంటుంది.ఇదనసు ప్రశాంతంగా ఉంచడంతోపాటు మానసిక శ్రేయస్సునూ మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారికీ గొప్పగా ఉపయోగపడుతుంది. నడక ద్వారా శరీరంలో క్యాలరీలు కరిగి.. బరువు తగ్గొచ్చు.


# రోజుకో నువ్వుల లడ్డూను తింటే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా..?



నువ్వులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి అనే సంగతి తెలిసిందే అయినప్పటికీ చాలా మంది అనేక రకాల తినుబండారాలు లేదా నూనె పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్ వంటివి తినేందుకు ఎక్కువ ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే అలాంటివి తింటే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. అందువల్ల మనం తినే స్నాక్స్ కూడా ఆరోగ్యవంతమైనవి అయి ఉండాలి. పూర్వ కాలంలో మన వాళ్లు అనేక రకాల తినుబండారాలను చేసి తినేవారు. వాటిల్లో నువ్వుల లడ్డూలు కూడా ఒకటి. వీటినే నువ్వుల ఉండలు అని కూడా అంటారు. ఆధునిక యుగంలో అని ఇలాంటి తినుబండారాలను చాలా మంది తినడం మానేశారు. కానీ ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందించడమే కాదు, శక్తిని, పోషణను కూడా ఇస్తాయి. ఈ క్రమంలోనే రోజుకు ఒక నువ్వుల లడ్డూను తప్పనిసరిగా తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు.పోషకాలకు నిలయం..నువ్వుల లడ్డూలను పోషకాలకు గనిగా చెబుతారు. ఈ లడ్డూలలో క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవే కాకుండా ప్రోటీన్లు, ఫైబర్, విటమిన్లు బి1, బి3, బి6, ఫోలేట్ సైతం ఈ లడ్డూల్లో అధికంగా ఉంటాయి. నువ్వుల లడ్డూల్లో వాడే ప్రధాన పదార్థాల్లో ఒకటి బెల్లం. ఇది సహజసిద్ధమైన తీపి పదార్థంగా పనిచేస్తుంది. ఇందులో ఐరన్, పొటాషియం, మెగ్నిషియం, కొన్ని రకాల బి విటమిన్లు ఉంటాయి. బెల్లాన్ని చాలా మంది చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తారు. అందువల్ల బెల్లంతో తయారు చేసిన నువ్వుల లడ్డూలను తింటే అనేక పోషకాలను పొందవచ్చు. ఇవి మనకు రోగాలు రాకుండా చూస్తాయి. శక్తిని అందిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. కఫం కరిగిపోతుంది.శక్తికి, ఎముకల దృఢత్వానికి..నువ్వుల్లో ఉండే బెల్లం కారణంగా ఇందులో ఉండే సహజసిద్ధమైన చక్కెరలు మన శరీరానికి తక్షణమే శక్తిని అందిస్తాయి. నువ్వుల లడ్డూను ఒకటి తింటే చాలు అలసిన శరీరం తక్షణమే శక్తిని పొందుతుంది. శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం చేసేవారు ఒక్క లడ్డూను తింటే త్వరగా శక్తి లభిస్తుంది. కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతారు. మళ్లీ పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. అలాగే నీరసం, అలసట తగ్గిపోతాయి. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. నువ్వులలో క్యాల్షియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. విరిగిన ఎముకలు ఉన్నవారు రోజుకు ఒక నువ్వుల లడ్డూను తింటే త్వరగా కోలుకుంటారు. ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. ఎముకల సాంద్రత పెరుగుతుంది. ఎముకలు బలంగా మారుతాయి.

గుండె జబ్బులు రాకుండా..నువ్వులలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు వీటిల్లో అధికంగా ఉంటాయి. ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు కూడా నువ్వుల్లో ఉంటాయి. అందువల్ల నువ్వులతో తయారు చేసిన లడ్డూలను తింటే మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది.

# ఈ లాభాలు తెలిస్తే ఇకపై మీరు నిమ్మతొక్కలను అసలు పడేయరు..!



నిమ్మకాయలు మనకు దాదాపుగా ప్రతి సీజన్‌లోనూ లభిస్తాయి. ఏదారి పొడవునా ఇవి మనకు అందుబాటులో ఉంటాయి. నిమ్మకాయల నుంచి రసం తీసి అనేక విధాలుగా ఉపయోగిస్తుంటారు. నిమ్మరసాన్ని పానీయాల్లో వేస్తుంటారు. అలాగే వంటల్లోనూ వాడుతారు. నిమ్మరసం వల్ల వంటకాలకు చక్కని రుచి వస్తుంది. నిమ్మరసాన్ని నీటిలో కలిపి తాగితే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. శరీరంలోని వేడి తగ్గిపోతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే కేవలం నిమ్మపండే కాదు, నిమ్మతొక్క కూడా మనకు ఉపయోగపడుతుంది. నిమ్మరసం తీసిన తరువాత నిమ్మ తొక్కను పడేస్తారు. కానీ వాటితో అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. నిమ్మతొక్కలను పలు విధాలుగా ఉపయోగించడం వల్ల అనేక లాభాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

పోషకాలు సమృద్ధిగా..నిమ్మతొక్కలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. సాగే గుణాన్ని పొందుతుంది. ముడతలు, మచ్చలు, మొటిమలు పోతాయి. కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. నిమ్మ తొక్కల్లో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి వంటి సమస్యలను తగ్గిస్తుంది. నిమ్మతొక్కల్లో క్యాల్షియం, పొటాషియం, మెగ్నిషియం వంటి ఖనిజాలు స్వల్ప మొత్తాల్లో ఉంటాయి. ఇవి రోగాలు దరి చేరకుండా చూస్తాయి.

కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి..నిమ్మ తొక్కల్లో ఫ్లేవనాయిడ్స్, డి-లైమోనీన్, సాల్వెస్ట్రాల్ క్యూ40 అనే బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లుగా, యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. దీని వల్ల రోగ నిరోధక శక్తి పెరగడమే కాకుండా శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. నిమ్మతొక్కల్లో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. నిమ్మతొక్కల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉంటారు.

ఎముకల ఆరోగ్యానికి..నిమ్మతొక్కల్లో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరిచి బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఈ తొక్కలు ఎంతో మేలు చేస్తాయి. నిమ్మతొక్కల్లో ఉండే విటమిన్ సి, క్యాల్షియం ఎముకలను, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా మారుస్తాయి. నిమ్మతొక్కలోని విటమిన్ సి ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులు రాకుండా చూస్తుంది. దీంతో వృద్ధాప్యంలోనూ ఎముకలు బలంగా ఉంటాయి. నిమ్మతొక్కల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. పేగుల్లో మలం సులభంగా కదిలేలా చేస్తుంది. నిమ్మతొక్కలలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. ఇలా నిమ్మతొక్కలతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అయితే వీటిని ఎలా తీసుకోవాలా.. అనే సందేహం చాలా మందికి ఉంటుంది.

# పనీర్‌ను తింటున్నారు సరే.. దాంతో కలిగే లాభాలు ఏమిటో తెలిస్తే ఆశ్చర్యపోతారు..!



బయటికి వెళ్లినప్పుడు చాలా మంది తినే ఆహారాల్లో పనీర్ కూడా ఒకటి. పనీర్‌తో అనేక రకాల వంటకాలను తయారు చేస్తారు. ఎక్కువగా మసాలా, రైస్ వంటకాలను పనీర్‌తో తయారు చేస్తారు. అయితే పనీర్‌ను మనం ఇంట్లోనూ పలు రకాలుగా వండుకోవచ్చు. ఇక పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం పనీర్ మనకు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. దీన్ని తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలను పనీర్ అందిస్తుంది. పనీర్‌ను తీసుకుంటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. మాంసాహారం తినలేని వారు పనీర్‌ను తింటే ప్రోటీన్లను సమృద్ధిగా పొందవచ్చు. 100 గ్రాముల పనీర్ ద్వారా ఏకంగా 20 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు.

బరువు తగ్గేందుకు..ప్రోటీన్లు మన శరీరానికి శక్తిని అందిస్తాయి. కండరాల నిర్మాణం అయ్యేలా చేస్తాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు పనీర్ ను ఆహారంలో భాగం చేసుకుంటే కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతారు. కండరాలు నిర్మాణం అవుతాయి కనుక చక్కని దేహాకృతిని పొందుతారు. పనీర్‌ను తీసుకుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. పనీర్‌లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. 100 గ్రాముల పనీర్‌ను తింటే సుమారుగా 700 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం పొందవచ్చు. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కునేలా చేస్తుంది. అలాగే దంతాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.

డయాబెటిస్ నియంత్రణకు..పనీర్‌లో ఉండే ఫాస్ఫరస్ ఎముకల్లో సాంద్రతను పెంచుతుంది. దీంతో ఎముకలు పటిష్టంగా మారుతాయి. పనీర్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. అధిక బరువు ఉన్నవారు పనీర్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పనీర్‌ను తింటుంటే షుగర్ లెవల్స్ సైతం అదుపులో ఉంటాయి.

# 10 వ వార్డు పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు కార్యక్రమం

**ఇందిరమ్మ ఇండ్ల తో సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**సంతోషం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు**



చొప్పదండి /కరీంనగర్,జూన్ 04 (అక్షరం న్యూస్)

ప్రతి ఒక్కరు ఇంద్రమ్మ ఇండ్ల లబ్దిదారుని కల నెరవేరే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ను పేదవారికి చేరే విధంగా చేస్తూ వారి కలల సహకారం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, అని చొప్పదండి టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్ సంభోజి సునీల్ అన్నారుఈ సందర్బంగా ఆయన మాట్లాడుతప్రతి ఒక్కరి గుండెల్లో గూడు కట్టుకొని ఉన్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ అని ప్రజలు అంటున్నారని, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో ప్రతి లబ్ధిదారుడు ఇల్లు కట్టుకునే విధంగా కృషి చేసిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రజలు కృతజ్ఞతలు చేయచేస్తున్నారని అన్నారు.బుధవారం రోజు చొప్పదండి పట్టణం లోని 10 వార్డ్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బుర్ర మల్లేశం, పొన్నాల రమాదేవి ల ఇంటి ముగ్గు శుభ కార్యక్రమంలో టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్, సంబోజిసునీల్ , మాజీ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు..

- 9 కోట్ల 63 లక్షల రూపాయలతో
- చేగొమ్మ గ్రామంలో అభివృద్ధి పనులు..
- కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి ..
- జూనియర్ కళాశాల నిర్మాణ స్థల పరిశీలన..
- పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 (అక్షరంన్యూస్)

కూసుమంచి :గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలో మంగళవారం పర్యటించి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ, పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి, కూసుమంచి మండలానికి చెందిన 348 మంది లబ్ధిదారులకు దాదాపు ఒక కోటి 6 లక్షల రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.గట్టుసింగారం గ్రామంలో రూ. 23 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, చేగొమ్మ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ. 13 లక్షల 50 వేలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, గైగొల్లపల్లి గ్రామంలో గైగొల్లపల్లి నుండి బచ్చోడు వరకు రూ. 4 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పాలేరు గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన అనంతరం, జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రూ. 13 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, నాయకన్ గూడెం గ్రామంలో రూ. 90 లక్షల అంచనా వ్యయంతో సూర్యాపేట - అశ్వారావుపేట రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట చిత్తశుద్ధితో అమలు చేస్తుందని అన్నారు.చేగొమ్మ గ్రామంలో మొదటి విడతగా 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అనర్హులకు ఎవరికైనా ఇండ్లు పొరపాటున మంజూరు చేస్తే వెంటనే రద్దు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు రూ. 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతకుముందు కూసుమంచి మండల కేంద్రంలో పాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిథిల భవనం స్థానంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని మంత్రి పరిశీలించి పలు సూచనలు అందించారు. చెట్లను తొలగించకుండా జూనియర్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా ప్లాన్ చేయాలని, పిల్లలకు ఓపెన్ గ్రౌండ్ పెట్టాలని అన్నారు.

# ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు...





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 12 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4( అక్షరంన్యూస్)

దశాబ్దాల కాలంగా ప్రజలకు నిర్విరామంగా

వివిధ దశలలో సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో మే నెలలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవి విరమణ పొందిన 12 మంది ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.మే నెలలో ఖమ్మం జిల్లాలో అటవిశాఖలో పనిచేసిన జి. గురువయ్య, వైద్యశాఖలో వివిధ హెూదాలో పనిచేసిన యం. మెహన్, జి. ఉమాదేవి, ఎన్. వసంత, వై. సరస్వతి, సిహెచ్. రాజ

కొ వ ు ు ం ం వ ు ్మ ,

పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన టి. నాగేశ్వరరావు, వై.వి. రమణ, వంట సిబ్బందిగా సేవలు అందించిన జి. అప్పమ్మ పశుసంవర్ధక శాఖలో యండి.రఫీ అహ్మద్ ప్రభుత్వ విధులలో పనిచేసి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్లి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియ జేశారు. పదవి విరమణ పొందిన వారు వారి విధుల పట్ల మంచి మార్పు తీసుకుని వచ్చారని, మంచి సేవలను చిత్తశుద్ధితో కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. పదవి



విరమణ పొందిన ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు.పదవి విరమణ పొందిన వారు వారి యొక్క అనుభవాలను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చాలా కష్ట పడేవారని, ఆ రోజులలో ప్రభుత్వ వైద్యం మాత్రమే అందుబాటులో ఉండేదని, అధికంగా కేసులు వచ్చినప్పటికీ విసుగు చెందకుండా మంచి సేవలు అందించే వారని, వారితో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఉద్యోగు లను ప్రోత్సహిస్తూ చేసే పనికి ఎప్పటి కప్పుడు ప్రశంసిస్తూ ఉత్సాహంగా పనిచేసేలా చేశారని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని కుటుంబ సభ్యులతో కలిపి ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అంతకుముందు కలెక్టర్, ఖమ్మం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి గా 2008 నుండి 2012 జులై వరకు పనిచేసి పదవీ విరమణ పొందిన బి. రమాదేవితో ప్రత్యేకంగా వారి ఉద్యోగ ప్రస్థానం గురించి ప్రశ్నలు, వారి ఉద్యోగ జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్ల గురించి తెలుసుకొని, వారితో అధికారులు, ఉద్యోగులకు స్ఫూర్తి ని అందించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కలెక్టరేట్ ఏవో అరుణ, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్ర సేవలు ప్రజలకు పూర్తి నమ్మకం కల్పించాలి.. అదనపు కలెక్టర్ డా. శ్రీజ







- వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి..
- తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణలో వైద్య సిబ్బంది కృషి అవసరం...
- తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్...

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4( అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, ఆరోగ్య కేంద్రాల పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఫార్మసీ, ప్రాథమిక పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, చిన్నారులకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల స్టాక్, వివిధ రకాల ఔషధ వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. గర్భిణులకు అందించు వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 30 పడకల ఆసుపత్రిలోని క్యాజువాటీ లో నేరుగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అదనపు కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, రోగులతో సేవాభావంతో మెలుగుతూ, మెరుగైన వైద్యసేవలు అందించాలని తెలిపారు. సమయపాలన వైద్యాధికారులు, సిబ్బంది ఖచ్చితంగా పాటించాలన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను నిల్వ ఉంచుకోవాలన్నారు.సురక్షిత ప్రసవ కేలండర్ ప్రకారం గర్భిణీ స్త్రీలకు సరైన మందులు, సూచనలు ఇవ్వడం, సాధారణ ప్రసవాలపై ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని, విధిగా మందులను అందించాలని, దగ్గర ఉండి గర్భిణీలు క్రమం తప్పకుండా ఐరన్, విటమిన్ టాబ్లెట్లు వేసుకునే విధంగా చూడాలని తెలిపారు. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ లో వైద్య సిబ్బంది కృషి చాలా అవసరమని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న ప్రతి మందుల వివరాలను తెలిసేలాగా బోర్డు పై వివరాలను నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, అధికారులు, తదితరులు ఉన్నారు.

# నాకో ప్లేస్ ఇవ్వండి... నేనూ ఆడతా..

- కూసుమంచి మండలం నర్సింహులగూడెంలో పొంగులేటి ఆటవిడుపు..
- విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడిన మంత్రి..
- ఆట అనంతరం కాసేపు ఆటగాళ్లతో మాటముచ్చట..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 (అక్షరంన్యూస్)

కూసుమంచి : ఏరా పిల్లలు.... వాలీబాల్ ఆడుతున్నట్టునారు.... నాకో ప్లేస్ ఇవ్వండి.... నేనూ ఆడతా అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులతో కాసేపు ఆట ఆడారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా గైగోల్లపల్లి గ్రామానికి వెళ్ళి... తిరుగు ప్రయాణంలో పాలేరు గ్రామానికి వస్తున్న సమయంలో మార్గంమధ్యలోని



నర్సింహులగూడెం గ్రామంలోని మైదానంలో వాలీబాల్ ఆడుతూ కనిపించిన విద్యార్థులను చూసి తన కాన్వాయ్ ను ఆపారు. నేనూ ఆడతా... నాకో ప్లేస్ ఇవ్వండి అంటూ కాసేపు వారితో కలిసి వాలీబాల్ ఆడారు. ఆట అనంతరం వారితో కాసేపు ముచ్చటించారు. ఒక్కొక్క విద్యార్థిని పలకరించి ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు కూసుమంచిలో మంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని... నాణ్యమైన విద్యను అందిస్తామని దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే చదువుకోవాలని సూచించారు. డ్రగ్స్ కు యువత బానిస అవ్వొద్దని... విక్రయాలు జరిపే వారి వివరాలు తెలిసినా... డ్రగ్స్ కు బానిసైన వారు ఎవరైనా ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని వారితో అన్నారు. చదువుతో పాటు ఆట కూడా ముఖ్యమని చెప్పి కొత్త వాలీబాల్... క్రికెట్ కిట్ కొనుక్కోమని వాటికి అయ్యే ఖర్చుకు నగదును టీమ్ సభ్యులకు అందించారు. స్వయంగా మంత్రే వచ్చి వారితో వాలీబాల్ ఆడటంతో అక్కడి విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ గొల్ల అంజయ్య.



సంగారెడ్డి/అందోల్/రాయికోడ్/జూన్05/అక్షరం న్యూస్:-

రాయికోడ్ మండల కేంద్రంలో బుధవారం నాడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మండల అభివృద్ధి అధికారి మసూద్ షరీఫ్,హౌసింగ్ ఏఈ శ్రీనివాస్ మరియు పలువురు నాయకులతో కలిసి గొల్ల అంజయ్య భూమి పూజ చేశారు భూమి పూజ అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వమని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ ప్రజల పక్షపాతి అని తెలియజేశారు. గత ప్రభుత్వ పాలనాల కాకుండా మన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లుని ఇస్తుందని తెలియజేశారు. అయితే మండలంలోని అన్ని గ్రామాలలో ఎలాంటి మోసం లేకుండా ప్రత్యేక అధికారులతో సర్వేచేయిస్తూ అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబడుతుందని తెలియజేశారు. మోసాలు కుట్రలు లేకుండా అర్హులైన వారికి ఇందిరమ ఇండ్లు అందించాలనే ది ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శివ శంకర్ తో పాటు ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కుమార్ కుల్కర్ణి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింహులు, గ్రామ మాజీ సర్పంచ్ కేదారినాథ్ పాటిల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్,ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గువ్వ భీమన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ అశోక్ కుమార్ పాటిల్, మైనారిటీ నాయకులు మక్సుద్, శంబుది వీరన్న, దుర్గేష్ మరియు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి వచ్చే రోగులతో మన ప్రవర్తన మర్యాదగా ఉండాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఆసుపత్రి నందు పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా నిర్వహించాలి**

**ఆసుపత్రి సిబ్బంది హాజరు బయోమెట్రిక్ ద్వారా పర్యవేక్షించాలీ**

**టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన ఆసుపత్రి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి**

**మంథని ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**




పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -04 అక్షరం న్యూస్,బీ

ఆరోగ్య సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు వారి సహాయకులతో మన సిబ్బంది ప్రవర్తన మర్యాదగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మంథని ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ ఆశించిన స్థాయిలో ఉండటం లేదని కలెక్టర్ తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు పారిశుధ్య నిర్వహణ మెరుగు పర్చాలని లేని పక్షంలో. పారిశుధ్య కాంట్రాక్టర్ చెల్లింపులు నిలిపి వేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆసుపత్రి వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని, ప్రజల తో సిబ్బంది చాలా దురుసుగా మాట్లాడుతున్నట్లు సమాచారం అందుతుందని, పని తీరు మార్చుకొని పక్షంలో వేటు వేయడం జరుగుతుందని అన్నారు. ఆసుపత్రి విధులకు డాక్టర్లు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని, రెగ్యులర్ గా వైద్యుల హాజరు వివరాల నివేదికను సమర్పించాలని అన్నారు.మంథని ఆసుపత్రి వచ్చే ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని అన్నారు. మాతా శిశు ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలో విశ్వాసం కల్పించేలా మనం పని చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని పట్టణంలో 26 కోట్లతో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, ఆసుపత్రి అవసరమైన భూమి వైద్య శాఖకు బదలాయింపు పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో 100 పడకల ఆసుపత్రి పనులు వర్షా కాలం లోపు ఒక బ్లాక్ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి సి హెచ్ ఓ. శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రౌన్ రైస్ లేదా వైట్ రైస్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా..

ఆహారంలో బియ్యం ఒక ముఖ్యమైన భాగం. బియ్యంలో పలు రకాలు ఉంటాయి అని అందరికి తెలిసిందే. అందులో వైట్ రైస్, బ్రౌన్ రౌస్ కూడా ఉంటాయి. ఈ రెండూ కూడా ఆరోగ్యానికి మంచివే. కానీ, ఈ రెండింటిలో ఆరోగ్యానికి ఏది ఎక్కువ మేలు చేస్తుంది? బ్రౌన్ రైస్ లేదా వైట్ రైస్ ఏ బియ్యంలో ఎక్కువ పోషకాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..

**బ్రౌన్ రైస్ - వైట్ రైస్ మధ్య తేడా**

బ్రౌన్ రైస్ ఒక తృణధాన్యం. ఇది మూడు భాగాలుగా ఉంటుంది. బయటి పొర అయిన ఊకలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. మధ్య భాగంలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. విటమిన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఖనిజాలు లోపలి భాగంలో కనిపిస్తాయి. అయితే, తెల్ల బియ్యంలో స్టార్చ్ మాత్రమే మిగిలి ఉంటుంది. తెల్ల బియ్యం త్వరగా ఉడుకుతుంది కానీ బ్రౌన్ రైస్ కంటే తక్కువ పోషకాలను కలిగి ఉంటుంది.

**పోషకాలు**

తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్‌లో ఎక్కువ ఫైబర్, విటమిన్లు ఉంటాయి. బ్రౌన్ రైస్‌లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. బ్రౌన్ రైస్‌లో మెగ్నీషియం లభిస్తుంది, ఇది కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. బ్రౌన్ రైస్ కంటే వైట్ రైస్‌లో తక్కువ పోషకాలు ఉంటాయి.

# రేషన్ షాపుల్లో స్టాక్ ప్రదర్శించాలి..

# అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి







- **రేషన్ షాపుల్లో స్టాక్ ప్రదర్శించాలి.. అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
- **రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4 (అక్షరంన్యూస్)

రేషన్ షాపుల్లో స్టాక్ నిల్వలు ప్రదర్శించాలని, కార్డుదారులకు సమయానికి సన్న బియ్యం అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, స్థానిక జూబ్లీపురా లోని రేషన్ షాపు ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రేషన్ షాపులో నిల్వ, ఈ-పాస్ మిషన్, తూకం మిషన్లను తనిఖీ చేశారు. తూకంలో తేడాలు రావద్దని తెలిపారు.స్టాకు వివరాలు ప్రదర్శించాలని, నిర్ణీత సమయంలో షాపు తెరచివుంచాలని, రేషన్ పంపిణీ లో కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.అదనపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం

# అందించాలి.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్









- **ప్రభుత్వ విద్యా సంస్థలో చదువే పిల్లలకు మనస్సు పెట్టి ప్రేమ పంచాలి..**
- **మంచి ఆరోగ్యం ఉంటేనే విద్యార్థులు చదువు మీద శ్రద్ధ చూపెడుతారు..**
- **ప్రభుత్వ సంక్షేమ, విద్యాశాఖలో పనిచేస్తున్న వంట సిబ్బందికి నైపుణ్య పెరుగుదల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4( అక్షరంన్యూస్)

ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు వంట సిబ్బంది ప్రేమతో నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం రఘునాధపాలెం మండలం కోయచెలక క్రాస్ రోడ్ వద్ద ఉన్న గురుకులం (శారద కాలేజ్) లో ఖమ్మం జిల్లాలోని సాంఘీక సంక్షేమ శాఖ, విద్యాశాఖ పరిధిలో నడిచే నివాస విద్యా సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న వంట సిబ్బందికి నైపుణ్య మెరుగుదల శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి నివాస పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, రుచికరమైన ఆహారం అందించడంలో వంట సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే శిక్షణ ద్వారా విద్యార్థులకు మరింత మేలైన పోషకాహారం అందించడం సాధ్యమవుతుందని తెలిపారు. పిల్లలకు ప్రేమతో అమ్మలాంటి రుచితో భోజనం వడ్డించాలని అన్నారు. వంట సిబ్బంది అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువు పై దృష్టి పెడ్డుతారని వివరించారు. మన సొంతబిడ్డల వలే ప్రభుత్వం విద్య సంస్థలో చదువుకునే పిల్లలకు ఎక్కడ రాజీపడకుండా మీ తోడ్పాటు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. వంట సిబ్బందికి శుభ్రత ప్రమాణాలు, పోషకాహారం ప్రాముఖ్యత, సమయ పాలన, భోజన నిర్వహణ వ్యవస్థలు, ఆధునిక వంట పద్ధతులు, వంటగదిలో సామగ్రి వినియోగం, ప్రభుత్వ అమలుచేసే మెనూ ప్రణాళిక ఆహార నాణ్యతపై నియంత్రణ లాంటి పద్ధతులు పాటిస్తూ వంట సిబ్బంది తాము అందించే భోజన సేవల నాణ్యతను మరింత మెరుగుపరచగలరని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం ఫుడ్ ఇన్స్పుకన్ వాహనం ను కలెక్టర్ పరిశీలించి యంత్రాల పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, ఫుడ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌పిడిసిఎల్ ఉద్యోగులకు ఉచిత మెగా వైద్య శిబిరం



పెద్దపల్లి ప్రతినిధి జూన్ 3 అక్షరం న్యూస్‌బీ

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారరం పెద్దపల్లిలోని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపనీ లిమిటెడ్ (ఎన్‌పిడిసిఎల్) ఉద్యోగులు, సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిభిరాన్ని ఎన్‌పిడిసిఎల్ ఎస్‌ఈ మాధవరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి కార్డియాలజిస్టు డాక్టర్ అనీష్‌పబ్బ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్ వైద్య పరీక్షలు చేశారు. గుండె వ్యాధులు, సాదారణ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... ఎన్‌పిడిసిఎల్ ఉద్యోగులు, సిబ్బందికి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఈ శిబిరంలో ఎన్‌పిడిసిఎల్ డీఈలు రవి, తిరుపతి, ఉద్యోగులు, సిబ్బంది, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనవాస్ తదితరులు పాల్గొన్నారు.

# జితేశ్ శర్మ మైండ్ బ్లోయింగ్ షాట్

8 ఏళ్ల తరువాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కల నెరవేరింది. ఫైనల్ పోరులో పంజాబ్ కింగ్స్‌పై ఆరు పరుగులతో విజయం సాధించి.. తొలిసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. ఈ మ్యాచ్ టాస్ గెలిచి పంజాబ్ బౌలింగ్ ఎంచుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 43 పరుగులు చేయగా.. రజత్ పటీదార్ 26, లివింగ్‌స్టోన్ 25, జితేష్ శర్మ 24 పరుగులు చేశారు. జితేష్ శర్మ ఆడిన షాట్స్ మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచాయి. ఆడిన పది బంతుల్లో రెండు సిక్సర్లు, రెండు ఫోర్ల సాయంతో 24 రన్స్ చేసి.. కీ రోల్ ప్లే చేశాడు. జేమీసన్ బౌలింగ్‌లో కీపర్ వెనుక షాట్ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. చప్పగా సాగుతున్న ఆర్‌సీబీ ఇన్నింగ్స్‌లో 17వ ఓవర్ స్వరూపాన్ని మార్చేసింది. కైల్ జేమీసన్ 17వ ఓవర్ వేయడానికి వచ్చాడు. ఆ సమయంలో జితేష్ శర్మ స్ట్రైక్‌లో ఉన్నాడు. జేమీసన్ మొదటి బంతిని మంచి లెంగ్త్‌లో బౌలింగ్ చేశాడు. అయితే ఈ బంతిలో జితేష్ శర్మ డిఫరెంట్ షాట్ కొట్టాడు. లగాన్ స్టైల్ వికెట్ కీపర్ తలపై సిక్స్ కొట్టాడు. ఈ షాట్ చూసి కామెంట్రీ బాక్స్‌లో ఉన్న ఏబీ డివిలియర్స్ కూడా షాక్ అయ్యాడు. ఈ సిక్స్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ తరువాతి బంతిని కూడా జితేష్ శర్మ సిక్సర్‌గా మలిచాడు. ఇదే ఓవర్‌లో



లివింగ్‌స్టోన్ కూడా ఓ సిక్సర్ బాదడంతో మొత్తం 23 పరుగులు వచ్చాయి. అయితే 18వ ఓవర్‌లో వైషాక్ కేవలం 5 పరుగులే ఇవ్వగా.. 19వ ఓవర్‌లో అజ్మతుల్లా 14 రన్స్ ఇచ్చాడు. ఇక చివరి ఓవర్ అర్ష్‌దీప్ సింగ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మూడు వికెట్లు తీసి.. కేవలం మూడు పరుగులు ఇచ్చాడు. దీంతో కచ్చితంగా 200 పరుగులు దాటుతుందని అనుకున్న పంజాబ్ స్కోరు.. 190 రన్స్ వద్దే ఆగిపోయింది. ఇదే పిచ్‌లో ముంబైపై 200 పైగా లక్ష్యాన్ని ఛేదించిన పంజాబ్ ముందు ఈ టార్గెట్ సరిపోతుందా అని ఆర్‌సీబీ ఫ్యాన్స్ కంగారు పడ్డారు. అందుకే తగ్గట్లే పంజాబ్ ఇన్నింగ్స్ కూడా ఆరంభంలోనే దూకుడుగా సాగింది. అయితే వరుస విరామల్లో వికెట్లు కోల్పోవడం.. సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోవడం.. ఆర్‌సీబీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పంజాబ్ ఓటమి వైపు పయనించింది. చివర్లో సుశాంక్ సింగ్ 30 బంతుల్లో 61 పరుగులతో దూకుడుగా ఆడినా ప్రయోజనం లేకపోయింది. చివరికి ఆరు పరుగులతో ఓటమిపాలైంది. ఆర్‌సీబీ విజయంతో 18 ఏళ్లుగా ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ సంబరాలు ఒక్కసారిగా అంబరాన్ని అంటాయి...

## 15 ఏళ్లు పూర్తి చేసుకున్న వేదం

### నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న అల్లు అర్జున్



అల్లు అర్జున్ కెరీర్ ను మలుపుతిప్పిన చిత్రాలలో 'వేదం' ఒక్కటి. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2010 జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. అల్లు అర్జున్ తో పాటుగా మంచు మనోజ్, అనుష్క, లేఖా వాషింగ్టన్ ప్రధాన పాత్రలు పోషించగా ప్రతి ఒక్కరి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ముఖ్యంగా అప్పటికే స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న అనుష్క ఈ మూవీ వేశ్య పాత్రలో కనిపించడం కోసం పెద్ద రిస్క్ చేసింది. తమిళంలోను రీమేక్ చేశారు. అయితే తాజాగా ఈ సినిమా వచ్చి నేటికి 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సినిమాను గుర్తు చేసుకుంటూ అల్లు అర్జున్ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. వేదం' మూవీ నా కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రం. ఈ సినిమాను ఎంతో నిజాయితీగా తీసినందుకు దర్శకుడు క్రిష్ జాగర్లమూడికి నా కృతజ్ఞతలు. అలాగే నాతో పాటు- నటించిన అనుష్క శెట్టి, మంచు మనోజ్, మనోజ్ బాజ్‌పాయ్‌తో పాటు- ఇతర నటీనటులతో కలిసి పని చేయడం ఎంతో ప్రత్యేకం. ఈ సినిమాను నిర్మించిన శోబు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేనికి, సంగీతం అందించిన ఎం.ఎం. కీరవాణికి, ఇంకా చిత్రబృందం మొత్తానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు . చివరగా, ఈ సినిమాను ఆదరించి, ఎప్పటికీ నిలిచిపోయే చిత్రంగా మార్చిన అభిమానులందరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు అల్లు అర్జున్. అలాగే ఈ మూవీ టైం ఫోటోలు కూడా పంచుకున్నాడు.

## గుడ్ వైఫ్ వెబ్ సిరిసితో వస్తోన్న ప్రియమణి





ఒక్కప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పిన ప్రియమణి.. ప్రజెంట్ రీ ఎంట్రీ ఇచ్చి సిల్వర్ స్క్రీన్, స్మాల్ స్క్రీన్, డిజిటల్ స్క్రీన్ అని తేడాలు చూడడం లేదు. తనకు నచ్చిన కథలు ఎక్కడ లభిస్తే అక్కడ యాక్ట్ చేస్తుపోతుంది. రీసెంట్ గా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ ఆమెకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టగా.. తాజాగా 'గుడ్ వైఫ్' అనే వెబ్ సిరిస్ తో రాబోతుంది ప్రియమణి. అమెరికన్ వెబ్ సిరీస్ 'ది గుడ్ వైఫ్' ఆధారంగా ఈ వెబ్ సిరీస్ రూపొందినట్లు- సమాచారం. సెక్స్ కుంభకోణంలో చిక్కుకున్న తన భర్తను రక్షించేందుకు ఓ మాజీ లాయర్ చేసిన పోరాటం నేపథ్యంలో అదిరిపోయే థ్రిల్లింగ్, ఎమోషనల్ డ్రామాగా ఉండనుంది. త్వరలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కాగా ఈ మూవీలో ప్రియమణి లుక్ చాలా డిఫరెంట్ గా ఉంది. సాధారణంగా పాన్ ఇండియా రిలీజ్ అంటే హిందీతో పాటు- దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఇలా విడుదల చేస్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ఈ సిరీస్ రిలీజ్ అంతకు మించి అని చెప్పాలి. హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలతో పాటు- మరాఠీ, బెంగాలీలో కూడా సిరీస్ స్ట్రీమింగ్ చేయనున్నట్లు- జియో హాట్ స్టార్ ఓటీటీ పేర్కొంది.



# థగ్‌లైఫ్‌తో అభిరామి రీ ఎంట్రీ



### లిప్‌లాక్ సీన్లలో కమల్‌తో ముద్దులాట

చిత్రపరిశ్రమలో మరోమారు సీనియర్ హీరోయిన్ అభిరామి పేరు బాగా వినపడుతుంది. మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ హీరోగా తెరకెక్కిన 'థగ్‌లైఫ్' మూవీతో అభిరామి కమల్ సరసన నటించి తిరిగి ఫామ్ లోకి వచ్చింది. జూన్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. అయితే ఈ ట్రైలర్‌లో ముఖ్యంగా కమల్ హాసన్, అభిరామి మధ్య ఘాటైన లిప్‌లాక్ సీన్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. దీంతో ప్రజెంట్ జనరేషన్ వారు ఈ హీరోయిన్ గురించి సెర్చింగ్ మొదలు పెట్టారు.. కేరళకు చెందిన అభిరామి అసలు పేరు దివ్య గోపికుమార్. 1995లో 'కథపురుషన్' అనే మలయాళ సినిమాలో బాలనటిగా కనిపించి ఆ తర్వాత హీరోయిన్‌గా మారింది. తెలుగులో 'థ్యాంక్యూ సుబ్బారావు', 'చార్మినార్', 'చెప్పవే చిరుగాలి' వంటి సినిమాల్లో నటించారు. ఇక 2009లో రాహుల్ పవనన్‌తో ఆమె వివాహం జరిగి, దాదాపు పదేళ్ల పాటు- సినిమాలకు దూరంగా ఉన్న అభిరామి.. 2014లో తిరిగి రీ ఎంట్రీ ఇచ్చారు. నాటి నుంచి తన వయసు, ఇమేజ్, అనుభవాన్ని దృష్టిలో పెట్టు-కుని కథాబలమున్న చిత్రాలనే చేస్తూ వస్తున్నారు అభిరామి. కానీ అందం విషయంలో మాత్రం అలాగే ఉంది . 40 ఏళ్ళు దాటిన కూడా ఇప్పటికి యంగ్



లుక్ లో మెరుస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా తనకు సంబంధించిన ఫోటోలు పంచుకుంది.

# చరిత్ర సృష్టించిన కృనాల్ పాండ్యా!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా చరిత్ర సృష్టించాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఫైనల్స్‌లో రెండు సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న ఏకైక ప్లేయర్‌గా నిలిచాడు. మరే ఆటగాడు ఈ ఫీట్ సాధించలేదు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో మంగళవారం జరిగిన ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో 18 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించింది. ఈ కీలక ఫైనల్లో కృనాల్ పాండ్యా (2/17) అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. కృనాల్ పాండ్యాకు ఇది నాలుగో ఐపీఎల్ టైటిల్. గతంలో అతను ముంబై ఇండియన్స్ తరఫున మూడు టైటిల్స్ అందుకున్నాడు. 2017, 2019 సీజన్లతో పాటు 2020 సీజన్లలో ముంబై తరఫున కృనాల్ పాండ్యా టైటిల్ అందుకున్నాడు. ఐపీఎల్ 2017 ఫైనల్లో కృనాల్ పాండ్యా(38 బంతుల్లో 47) అసాధారణ బ్యాటింగ్‌తో ముంబై ఇండియన్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మరే ఆటగాడు కూడా రెండు ఫైనల్స్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకోలేదు. ఐపీఎల్ 2016లో ముంబై తరఫున అరంగేట్రం చేసిన కృనాల్ పాండ్యా 2021 వరకు ఆ జట్టులో కొనసాగాడు. ఐపీఎల్ 2022 మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్‌కు మారిన అతను గతేడాది వరకు ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో కృనాల్ పాండ్యాను ఆర్‌సీబీ రూ. 5.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ సీజన్‌లో కృనాల్ పాండ్యా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. బ్యాటింగ్‌లో విఫలమైనా.. బౌలింగ్‌లో దుమ్మురేపాడు. 15 మ్యాచ్‌ల్లో 8.24 ఎకానమీతో 17 వికెట్లు తీసాడు. ఫైనల్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(35 బంతుల్లో 3 ఫోర్లతో 43) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మయాంక్ అగర్వాల్(24), రజత్ పటీదార్(26), లివింగ్ స్టోన్(25), జితేష్ శర్మ(24) పర్వాలేదనిపించారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(3/40), కైల్ జెమీసన్(3/48) మూడేసి వికెట్లు తీయగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్, విజయ్ కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీసారు. అనంతరం 20 ఓవర్లలో పంజాబ్ కింగ్స్ 7 వికెట్లకు 184 పరుగులే చేసి ఓటమిపాలైంది. శశాంక్ సింగ్(29 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. ఆర్‌సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్(2/38), కృనాల్ పాండ్యా(2/17) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్, రొమారియో షెపర్డ్ తలో వికెట్ తీసారు. శ్రేయస్ అయ్యర్(1) వైఫల్యం ఆర్‌సీబీకి కలిసొచ్చింది.



# సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ బర్త్డే

## సిద్ధూ జొన్నలగడ్డ పెద్ద మనసు


**పారితోషికంలో సగం రిటర్న్**



సిద్ధు జొన్నలగడ్డ పెద్ద మనసు చాటుకున్నాడు. ఇచ్చిన పారితోషికం లో సగం తిరిగి ఇచ్చేసి నిర్మాతను ఆదుకున్నాడు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో, సిద్ధు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన చిత్రం 'జాక్'. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి వరుస హిట్స్ తర్వాత సిద్ధూ నటించిన ఈ మూవీ, ప్రేక్షకుల అంచనాలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఊహించని విధ్ధంగా ఫ్లాప్ అయ్యింది. నైజాం తో పాటు- కొన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూటర్లు చాలా లాస్ అయ్యారు. ఈ నేపథ్యంలో నిర్మాతను ఆదుకోవడానికి హీరో ముందుకు వచ్చారు. జాక్' సినిమాకు గాను సిద్ధు జొన్నలగడ్డ ఎనిమిది కోట్ల రూపాయల పారితోషికం అందుకోగా, తాజా సమాచారం ప్రకారం తన పారితోషికం నుంచి సగం, అంటే 4 కోట్ల రూపాయలు నిర్మాతకు తిరిగి ఇచ్చి, తన పెద్ద మనసును చాటు-కున్నాడు. ఈ చర్య సినీ పరిశ్రమలో అరుదైన, ఆదర్శనీయమైన ఉదాహరణగా నిలిచింది. సిద్ధు ఈ విధమైన బాధ్యతాయుతమైన, నీతిగల నిర్ణయంపై.. నెటిజన్లు, సినీ ప్రముఖులు, అభిమానులు అందరూ ఆశ్చర్యపోయి, అతని మంచితనాన్ని ఆకాశాని కెత్తేస్తున్నారు. సోషల్ మీడియాలో సిద్ధు గురించి ప్రశంసలు కురుస్తున్నాయి. 'సిద్ధు లాంటి నటు-లు నిర్మాతలకు అండగా నిలిస్తే, సినీ పరిశ్రమ మరింత విజయవంతమవుతుంది' అని అభిమానులు, విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చర్య సిద్ధు జొన్నలగడ్డను కేవలం ఒక నటు-డిగా కాక, ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా, సినీ పరిశ్రమకు ఆదర్శంగా నిలిపింది.

## దేవిక అండ్ దానీ' ఫ్యామిలీ వెబ్ సీరిస్

**పవర్‌ఫుల్ రోల్‌లో రీతూవర్మ**



టాలీవుడ్‌లో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రీతూ వర్మ. రీసెంట్ గా 'మజాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న ఈ అమ్మడు ప్రజంట్ 'దేవిక అండ్ దానీ' అనే వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఇది ఆమె నటించిన తొలి వెబ్ సిరీస్. దర్శకుడు బి.కిశోర్ రూపొందించగా, సుధాకర్ చాగంటి నిర్మాతగా వ్యవహరించారు. సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు తదితరులు ముఖ్య పాత్రలు పోషించిన ఈ వెబిసిరీస్, ఈ నెల 6న ప్రముఖ ఓటీటీ- వేదిక జియో హాట్ స్టార్ లో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియా సమావేశం అయ్యారు.

మూవీ టీమ్ ఈ సందర్భంగా రీతూ వర్మ మాట్లాడుతూ.. 'ఇలాంటి కాన్సెప్ట్‌తో సిరీస్ చేయాలని నేనెప్పటి నుంచో అనుకుంటు-న్నా. ఈ క్రమంలోనే 'దేవిక అండ్ డానీ' లాంటి నిజాయితీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇందులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నా. దర్శకుడు కిశోర్ దీన్ని అద్భుతంగా తెరకెక్కించారు. సాధారణంగా ఊర్లో ఉండే అమ్మాయిల్ని.. ఈ పని చేయి, ఆ పని చేయకని ఆంక్షలు పెడుతుంటారు. అలాంటి వాళ్ళు బయటకు వెళ్తే ఎలా మారతారనే విషయాన్ని ఈ సిరీస్‌ల్లో చక్కగా చూపించారు. చాలా మంది అమ్మాయిలను చుట్టు- పక్కల ఉండేవాళ్లు.. నువ్వు ఏం చేయలేవు. సాధించలేవు అని నిరుత్సాహ పరుస్తున్నా రు. అలాంటి అమ్మాయి లకు ఈ 'దేవిక అండ్ దానీ' వెబ్‌సిరీస్ ఓ నమ్మకాన్ని ఇస్తుంది' అని రీతూ తెలిపింది.







### విషెస్ చెప్పిన ఎన్టీఆర్, ప్రభాస్

తొలి సినిమాతోనే తన ప్రత్యేకతను చాటుకొని కేజీఎఫ్‌తో ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. 'సలార్'తో తన టాలెంట్‌తో అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్నారు. జూన్ 4న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ , ప్రభాస్‌లు విషెస్ చెప్పారు. మీ మాటల కంటే.. మీ విజన్ ఎక్కువగా మాట్లాడుతుంది. తెరపై మీ మ్యాజిక్ చూసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్'తో సూపర్ హిట్‌ను అందుకున్న ప్రభాస్ కూడా విషెస్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే మై సలార్. సలార్ పార్ట్2లో మరింత విధ్వంసం చేయడానికి ఎదురుచూస్తున్నా. లవ్యూ అని తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. నిర్మాణ సంస్థలు కూడా ప్రశాంత్ నీల్ ఫొటోలు షేర్ చేస్తూ విషెస్ చెబుతున్నాయి. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో తీయనున్న సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత 'సలార్ 2' పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఇక 18 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్పు గెలవడంపై ప్రశాంత్ నీల్ భావోద్వేగానికి గురయ్యారు. ఆనందంతో ఎగిరి గంతేశాడు. ఈ వీడియోను ఆయన సతీమణి లికితా రెడ్డి ఇన్‌స్టాలో షేర్ చేస్తూ.. 'క్రేజియెస్ట్ క్రికెట్ ఫ్యాన్‌కు ఇది పర్‌ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్' అంటూ రాసుకొచ్చారు.

# బెంగళరూలులో జరగబోయే ఆర్సీబీ విజయోత్సవ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట



బెంగళరూలులో జరగబోయే ఆర్సీబీ విజయోత్సవ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట తీవ్ర విషాదం నింపింది. దాదాపు పది మంది ప్రజలు ఈ దుర్ఘటనలో మృతి చెందారు. 50 మందికిపైగా గాయపడినట్లు సమాచారం అందుతోంది. చిన్నస్వామి స్టేడియం పరిసర ప్రాంతాలు పూర్తిగా ప్యాక్ అయిపోయాయి. గాయపడిన వాళ్లను ఆసుపత్రికి తరలించేందుకు కూడా కష్టమైపోయింది. ఇసుకవేస్తే రాలనంతగా జనం అక్కడ గుమిగూడారు. వారిని కంట్రోల్ చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు. దుర్ఘటన చాలా దురదృష్టకరమని కర్ణాటక డీసీఎం డికె శివకుమార్ అన్నారు. సరైన ఏర్పాట్లు చేసినప్పటికీ భారీ సంఖ్యలో వచ్చిన అభిమానులను కంట్రోల్ చేయలేకపోయినట్లు పేర్కొన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే "ఆర్‌సిబి విజయం పట్ల చాలా గర్వంగా ఉంది. ఇది 18 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం. తొక్కిసలాట దురదృష్టకరం. జనం భారీగా తరలి వచ్చారు. వారిని కంట్రోల్ చేయడంలో కష్టం. బెంగళూరు, కర్ణాటక ప్రజలందరికీ నేను క్షమాపణలు కోరుతున్నాను, మేము ఊరేగింపు నిర్వహించాలనుకున్నాం. కానీ జనం సందోహం కంట్రోల్ తప్పింది. " అని అన్నారు. చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాటపై కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుంది బిజెపి . అమిత్ మాల్వియ మాట్లాడుతూ, "ఈ హృదయ విదారక ఘటనను నివారించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వానికి పరిపాలనా దృష్టి లేకపోవడం, జనాన్ని నియంత్రించడంలో వైఫల్యం కోలుకోలేని నష్టాన్ని కలిగించాయి. ఈ ఘటనకు బాధ్యత వహించాలి. ప్రమాదవశాత్తు కాదు, నిర్లక్ష్యం వల్లే ప్రాణాలు కోల్పోయారు." అని మండిపడ్డారు. .



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609